వరిపంట

ఇండియాలో ముఖ్యతమము

మార్కెటింగు అధ్వయిజరు నివేదిక

సిమ్లా, అక్టోబరు 9:—

ఇండియాలో వరిపంటను గురించి ప్రభుత్వ వ్యవసాయ మార్కెటింగు అధ్వయిజరు యీలాగు ఒకనివేదికను ప్రకటించారు:-

ఇటీవల కొన్నిసంవత్సరాలనుంచి ప్రపంచంలో వరిబియ్యమునకు మూడవస్థానంలభించింది. మొదటిస్థానం గోధుమలకు న్నూ రెండవస్థానం రంజాన్నమొక్కలకున్ను మూడవస్థానం వరిబియ్యమునకున్నూ కలిగింది. ఆసియాఖండంలో కొన్ని దేశాలలో జనసంఖ్య మిక్కిలి హెచ్చుగా వుంది. ఆ దేశాలలో వరిపంట చాలామిక్కటగావుంది. గనుక ఆదేశాలవారు ఇండియా బర్మా దేశాలనుంచి బియ్యమును విస్తారంగా కొని తీసుకొనిపోతున్నారు. ప్రపంచంలో పండుతూవున్న వరిపంటలో 2/3 వంతులు ఇండియా చీనా యీ రెండుదేశాలలోనే పండుతూవుంది. కాని యీ రెండుదేశాల వారూకూడా యితరదేశాలనుంచి బియ్యమును విస్తారంగా కొని తీసుకొనిపోతూనే వున్నారు గత 10 యేళ్లలోను ఇండియాదేశంలో కిప్రతి సంవత్సరమూ 15 లక్షలు మొదలు 25 లక్షల టన్నులవరకు బియ్యము యితర దేశాలనుంచి వస్తూనేవుంది.

బియ్యం ఎగుమతిలో బర్మాకు అగ్రస్థానము

బర్మా, సయాం, ఇండోచీనా యీమూడు దేశాలవారున్నూ బియ్యమును మిక్కిలి హెచ్చుగా యితర దేశాలకు పంపుతూవున్నారు. ఈ ఎగుమతిలో మొదటిస్థానం బర్మాకే కలిగింది. దామాషాను బర్మానుంచి ప్రతిసాలునా 30 లక్షల టన్నుల బియ్యము ఎగుమతీ అవుతూవుంది. ప్రపంచంలో మొత్తం బియ్యం వ్యాపారంలో యిది 100 కి 30 వంతులుగా వుంది. బర్మాలో పండిన మొత్తం వరిపంటలో 2/3 వంతులు యితర దేశాలకు పోతూవుంది. బర్మా పంటలో సగంవంతు యిండియాకే వస్తూవుంది. బర్మానుంచి ఎగుమతిచేయబడుతూవున్న అన్ని సరుకుల మొత్తం ఖరీదులోను బియ్యం ఖరీదు 100 కి 20 వంతులు వుంది. బర్మా ప్రజలలో మిక్కిలి హెచ్చుమంది వరిపంట మీదనే ఆధారపడి జీవిస్తున్నారు.

ఇండియాకు అన్నిటిలోనుకూడా అగ్రస్థానం

వరిపంటపండుభూములవిస్తీర్ణం, వరిపంట పండే తావు, వరిపంట మొత్తంఖరీదు, వీటియన్నిటిలోను కూడా ఇండియాకే అగ్రస్థానము వుంది. గా వలసాను ప్రతిసాలునా 76,260,000 యకరాల భూమిలో వరిదేవత వేస్తున్నారు. వ్యవసాయపు భూముల మొత్తము విస్తీర్ణములో యిది 100 కి 18 వంతులు. తినడానికి తగినన్నిజనం పండే భూముల మొత్తము విస్తీర్ణములో యిది 100 కి 36 వంతులు. బెంగాలు, మదరాసు, బీహారు, ఉత్కళం, మధ్యరాష్ట్రాలు, ఆసాం, యీ రాష్ట్రాలలో వరిపంట హెచ్చుగా వుంది. ఈ ఆరు రాష్ట్రాలలోను బెంగాలులోనే వరిపంట మిక్కిలి హెచ్చు

1927-28, 1936-37 సంవత్సరాలకు మధ్యయిండియాలో దామాషాను వరిపంట

సాలుకు 2,90,00,000 టన్నులు.

ఒక మణుగుబియ్యమునకు 3½ రూపాయల ధరచొప్పున దీనిఖరీదు 27,60,000,000 రూపాయలు అవుతుంది.

59,000,000 టన్నులలోను 100 కి 88 వంతులు బ్రిటిషు యిండియాలోను, 100 కి 12 వంతులు సంస్థానాలలోను పండుతూవుంది.

ప్రపంచంలో వరిపంట పండేదేశాలలో మొదటిది చీనాదేశం. రెండవది ఇండియాదేశం. ఇండియాలో వరిపంట మిక్కిలి హెచ్చుగావున్నప్పటికి యితరదేశాలనుంచి ప్రతిసాలున ఇండియాకు బియ్యంవిస్తారంగా దిగుమతిఅవుతూనేవుంది. 1935-36, 1937-38 సంవత్సరాలకు మధ్య ప్రతిసాలునా 132,500,000 రూపాయలు ఖరీదుగలబియ్యం యితర దేశాలనుంచి ఇండియాకు తెప్పించబడుతూవుంది.

1926-27 మొదలు 1936-37వరకు బర్మాలో ప్రతి సంవత్సరం 4,850,000 టన్నుల బియ్యం పండుతూవుంది. దీనిలో 100కి 17 వంతులు బర్మాలోనే వ్యయమవుతూ వుంది. మిగిలిన 83 వంతులను వారు విక్రయిస్తూవున్నారు. 1931-32, 1938-39 సంవత్సరాల మధ్య ప్రతిసాలునా బర్మానుంచి 160 వేల టన్నులనుండి 2930 వేల టన్నుల వరకు బియ్యం ఎగుమతి చేయబడుతూ వుంది.

ఇండియాలో అన్నం మొదలైన ఆహారాల నిమిత్తం ప్రతిసాలున 27,250,000 టన్నుల బియ్యం వుపయోగపడుతూవుంది. దీనిలో మిక్కిలి హెచ్చుభాగం ఉప్పడు బియ్యమే. ఇండియాలో ఒకసాలుకు ఒక మనిషికి తిండినిమిత్తం 181 పౌనల బియ్యం కావలెను. బెంగాలులో ఒకమనిషికి 344 పౌనులు కావలెను.

1934-35 మొదలు 1936-37 వరకు యీ మూడేళ్లలోను బర్మాలో దామాషాను వరిపంట 47,50,000 టన్నులు. దీనిలో విత్తనాలనిమిత్తం 1,85,000 టన్నులను, తిండి నిమిత్తం 14,80,000 టన్నులను బర్మావారు వుపయోగించారు. తక్కిన 30,80,000 టన్నులను ఎగుమతి చేశారు. బర్మాలో ఒకసాలుకు ఒక మనిషికి 231 పౌనలబియ్యం కావలెను.

రకంవారీని నిర్ణయించుట

1937 గ్రేడింగు మార్కెటింగుచట్టంప్రకారం ధాన్యాలలోను బియ్యంలోను నాణెములో హెచ్చుతక్కువలనుబట్టి అధికారులు రకంవారీని నిర్ణయించారు. ఇది చాల అవసరం.

ధాన్యమును బియ్యమును నిలువచేయుట

అసాం, బొంబాయి, కాశ్మీర్, మైసూరు, తిరువాన్కూర్ యీ దేశాలలో కర్రగోదాములలో వీటిని నిలవచేస్తారు. నాలాచోట్ల దురుకర్రలగడ్డిని కలిపి ఉపయోగించి పురులు కట్టి వాటిలో వీటిని నిలవచేస్తున్నారు. సంయుక్తరాష్ట్రాలలో మట్టితోగాని ఇటికలతోగాని కొట్టునుకట్టి వాటిలో నిలవచేస్తున్నారు. మధ్యరాష్ట్రాలు, బొంబాయి, బీహారు, మైసూరులలోకూడా యీపద్ధతి వుంది. ఉత్కళం మదరాసు, బీహారురాష్ట్రాలలో భూమిలో లోతుగాను వెడల్పుగాను గోతులను తవ్వివాటిలో ధాన్యమును వేసి కప్పివేస్తున్నారు. వీటిని పాతర అని అంటారు. పట్టణాలలో మార్కెట్లలలో గోదాములలో ధాన్యమును పోసుగా పోస్తున్నారు. బియ్యమును బస్తాలలో నిలవచేస్తున్నారు. ఇండియాలో మొత్తం పంటలో 100 కి 1 వంతు తేమవల్లను, ఎలుకలవల్లను నష్టమైపోతూవుంది. దాని ఖరీదు 30,200,000 రూపాయలకు తక్కువవుండదు.

బర్మాలో గ్రామాలలో గుండ్రని పొనాకులలోను, పెద్దరబ్బరులతో కట్టబడిన చతురస్రగోదాములలోను ధాన్యమును నిలవచేస్తున్నారు. పెద్దపెద్ద వర్తకులున్నూ మిల్లువారున్నూ కటోగే పెడుయినుముతోనే గోదాములను కట్టిస్తారుగాని ఇటిలో పెరుగుచేళ్ల దగుములను యేర్పరుస్తారు పడుసునకూడా పెరుగుచేళ్ల పశిపరి చాపలను పరుస్తారు

వరిపంటను పండించేవారికి నష్టం

టోకువర్తకంచేసే వర్తకులున్నూ, కమీషను యేజెంటున్నూ రైతులకు పెట్టుబడి పెడుతూ వుంటారు. ఇందువల్ల రైతులకు సాలుకు కనీసపక్షం 20,00,00,000 రూపాయలు నష్టంకలుగుతూవుంది. రైతులు స్వయంగానే ధాన్యమును బియ్యమును మార్కెట్లలో అమ్మగలిగినట్టయితే యీ నష్టం చాలా మట్టుకు తగ్గిపోతుంది. వారికి న్యాయమైనవడ్డీప్రకారం ధనమును బదులియ్యవలెను.

బియ్యంతో చేయబడే అజాంక పదార్థాలు

అటుకులు, మరమరాలు, వరిపేలాలు యీ మూడు రకాలను మిక్కిలి విస్తారంగా తయారుచేస్తారు. ఇందు నిమిత్త 1035 వేల టన్నుల బియ్యంఖర్చు అవుతూవుంది. వీటిని బెంగాలులో మిక్కిలి హెచ్చుగా ప్రజలు తింటారు. ఇందు నిమిత్తం 674000 టన్నుల బియ్యంపక్క బెంగాలులోనే ఖర్చుపడుతూవుంది. బెంగాల్ తరువాత కొండవీడు సంయుక్తరాష్ట్రాలు, గూడవీడు బీహారు, బ్రిటిషుపడి ఉత్కళం.

బర్మాలో సీమ్యాలను తయారుచేయుటకు 20 వేల టన్నులు, రొట్టెలను చేయుటకు 20 వేల టన్నులను వుపయోగిస్తున్నారు.

పసిపిల్లలు

పెద్ద మోతాదులను త్రాగించుటకు పసిపిల్లలను తల్లులు పెట్టుబాధ పడింపరానిది. కౌండిన్య సుఖవిరేచన తైలమును పిల్లలు చాలగ కోరుదురు. ఏమంటే మోతాదు మిక్కిలి తక్కువ. కొంచెం కాఫీలో 2 లేక 3 చుక్కల మందును వేసియిచ్చిన సంతోషముగ తాగుదురు. సుఖవిరేచనమై పిల్లలు సుఖపడుదురు. పెద్దలుకూడ వాడవచ్చును. 20 మోతాదుల సీసా రు 0-4-0; 12 టికి రు 2-12-0 తపాలఖర్చు వేరు.

కౌండిన్య డిపో,
కృష్ణాపురం - కోడంబాకంపోస్టు-మద్రాసు.

నెల్లూరు విచారణ

(2 వ పేజి తరువాయి)

దెబ్బలుతగిలిన గుర్తులనుకూడా చూపిరి. విధి యందంతటను రాష్ట్ర విరసమ్మబడియుండెను. ఆయన రెండు రక్తపు మరకలు లను విధియంగుచూచెను. ఆయన తుపాకీని రెండుసార్లే కాల్చినట్లు తనిఖీచేసి నిర్ధారణ చేసిరి. కాల్చివేసిన రెండు కూటాలు సాక్షిటు స్వాధీనమందుండెను. దెబ్బలుతగిలిన వారిని హాస్పిటలుకు తీసికొనిపోయిరి. చికిత్స పొందినతరువాత ఆసమ్మాయి హాస్పిటలునందు చనిపోయెను. పులుజూరు సర్తాజారుగారు (ఫస్టుక్లాసు మేజస్ట్రీటు) రెండు ఏ. టి. ఫెనుమన్, పి. సామ్యుల్ గార్లు శవపంచాయితీ హాస్పిటలునందు 30-9 41 తేదీన జరిపిరి. "పోలీసులు తమవిధి నెరవేర్చుటకు తుపాకీలు పేల్చినందువల్ల దెబ్బతగిలి చనిపోయినవని" అభిప్రాయమును వెలిబుచ్చిరి.

హిందూ మహాసభ వారి వాఙ్మూలము

హిందూ మహాసభవారి వాఙ్మూలములోని కొన్ని భాగములు:—

అఖిలభారత హిందూ మహాసభయైన నెల్లూరు హిందూ మహాసభ పైపథనిబంధనల ప్రకారమే నడపబడుచున్నది. ఈ సభా సభ్యులే మతస్థులపైనను విరోధముగాని దురుద్దేశముకాని లేదు. హిందువులకు హిందువులు కానివారికి సహకారము, సద్భావములు వృద్ధిచేయుటకే పాటుబడుచున్నది. దురదృష్టవశాత్తు నెలూరునందు హిందువులకు మహమ్మదీయులకు పులిపేషములు జేసికొని మేళతాళములతో ఊరేగింపులను తీసికొనిపోవు హక్కులనుగూర్చి అభిప్రాయభేదములు కొన్నిసంవత్సరముండి కలిగియున్నాయి. హిందువులు 1917 సంవత్సరములో నెల్లూరు జిల్లా మునసబుకోర్టులో దావావేసి మేళతాళములతో ఊరేగింపులను తీసికొని పోవుటకు డిక్రీని పొందియుండిరి. ఆ డిక్రీయందు కొన్ని వేళలందు తదితర సమయములందు మసీదులమీదుగా మేళతాళములతో హిందువులు పోవచ్చునని యున్నది.

హైకోర్టు అపీలునందు కూడా పైహక్కులు ఖాయపరుపబడెను. ఈ డిక్రీ అమలునందుండి 20 సంవత్సరములు పైగావున్నా జిల్లా అధికారులు హక్కుల విషయమై నిర్లక్ష్యముగానే వున్నారు. 1919 సంవత్సరములోనూ, 1926 సంవత్సరములో హైకోర్టు నిర్ణయము అమలులోనికి తీసికొనివచ్చుటకు ప్రయత్నములు జరిగెనుగాని అంతఫలితములు కాలేదు.

పులిపేషముల విషయమే — హిందువులు సంవత్సరములాదిగా పేషములు వేసుకొని తిరుగుచున్నారు. కొంతమందిమహమ్మదీయులు అర్థంతరములు పెట్టుటవల్లన జిల్లాఅధికారుల నిస్సహాయతవల్లన, మాంత్రికులవల్లనూ పులిపేషములు వేసికొనుటకు హిందువుల కనుమతి నీయ నిరాకరించుచున్నారు. 1939 సంవత్సరములో పులిపేషములు వేసుకొనుటకు లైసెన్సులనిచ్చియున్నారు. ఒక మహమ్మదీయుడు కాదీ తనముగా ప్రవర్తించినందువల్ల, వానిని శిక్షించుటకుగా హిందువులకిచ్చిన లైసెన్సులను తీసివేసిరి.

1940 సంవత్సరములో మహమ్మదీయుల పులిపేషములను 4 నందల పోలీసుసిబ్బందిని హిందువులవిధియైన కామాటివారివీధినుండా అధికారులు తీసికొనిపోనిచ్చిరి. అధికారులు ముస్లిము పక్షపాతులైనట్లు ఈవిషయము పూర్తిగా చెల్లడిచేయును.

రేపటిదినం సాక్షుల విచారణ ప్రారంభమగును.

[మహమ్మదీయులుసమర్పించిన వాఙ్మూలము సంగ్రహము రేపు ప్రకటింపబడును]

తెనాలి అపిషియలు క్లబ్బు

ఒక సవరణ

తెనాలి, అక్టోబరు 12:—

కడచిన ఆగస్టు 24 వ తేదిన తెనాలి సిప్యూటి కలెక్టరు ఆఫీసు ఆవరణలో అపిషియలు క్లబ్బు భవనపు ప్రారంభోత్సవము జరుపబడెను. తెనాలి కాపురస్థులు వాళిరెడ్డి వెంకట రామయ్యగారి పేరుమీద కోటయ్యగారు తమ బంధువుల సహాయముతో ఆ భవనమునుకట్టి క్లబ్బువారికి దానమిచ్చిరి. ఆగస్టు 30 వ తేదీ ప్రకటింపబడిన వార్తపై బడుట ఈ వార్తకు పాఠకులు గమనింపప్రార్థనము.



Ex 660

చదవవద్దు ★ చదివితే లాభం పొందుతారు

సోదరులారా!

ఈకాలంలో అడ్వర్టైజుమెంట్లవల్ల, మనస్సు విసుగెత్తిపోయిందనటంలో సందేహ మేమీ లేదు. మీకు ఆవశ్యకతగలిగియు మందులను తెప్పించుకోడానికి భయపడుతూవుండేయెడల పరమాత్మునిమీద భారంవేసి మా వద్దనుంచి మందును తెప్పించుకొనండి. మేము వ్రాసినప్రకారం మా మందువల్ల లాభం కన్పించనిచో దానిఖరీదు వాపసుచేయడమే కాకుండ 10 ల ఇనామునుకూడా పంపుతాము. ఏప్రకారమయినా మేము మిమ్మలిని మోసంచేసినట్లయితే పరమాత్ముని మోసముగావించినట్లే అనుకొనండి!

ప్రతి ఋతువులోనూ వాడతగిన

కామసుందరీ తైలం

ఆశ్చర్యజనకమైన ఈతైలముద్వారా మీరు లాభం పొందవలెనని మాకోరిక. కురుపులూ, పొక్కులు లేస్తాయనేభయమూ లేదు. పూసేపూయనంతోటే ఆరిపోయి నిలువనీయనంతటి వ్యాకులం కలుగచేస్తుంది. రతియుద్ధంలో మీ కిది సంపూర్ణమైన విజయం కలిగిస్తుంది. ఒక్కసీసా వాడితే చాలు. ఏకారణంవల్ల కలిగిన అశక్తతఅయినా పరిపటాపంచలై పోతుంది. మన్మథుడీ విశ్వసించండి; ఇంతకు మించిన ఉత్తమతైలం సమస్తప్రపంచంలో ఎక్కడా దొరకదు. దీనిని ఉపయోగించడంవల్ల వరాల్లో నాళ్లలో నూతనజీవం వస్తుంది. దాని వర్ణించిచెప్పటం నాగరికతాలక్షణం కాదు. ఏయీడువారైనా సరే, ఏ ఋతువులోనైనా సరే దీన్ని వాడుకోవచ్చును. సమస్త దోషములను పారద్రోలి మంచి వీర్యవంతుణ్ణిగా చేస్తుంది. సెల రు 7-15-0 పోస్టుఖర్చులు కొనువారే వేరే ఇవ్వాలి. దీనిని ఉపయోగించిన నిమ్మట సమస్త రోగాలు ఎల్లప్పటికీ మాయమైపోతాయి. అత్యంత ఆమోదప్రదమైన సంతోషజనకమైన ఔషధ మిది. ఏవిధమైన కష్టమూ లేకుండానే శరీరంలో క్రొత్త ప్రాణాన్ని నింపుతుంది. ఈ మందు మార్కెట్టులో మొట్టమొదటి సెంబరుది.

కామసుందరీ టికలు

ఏళ్లతరబడిగా వుండే అమితమైన స్వప్నదోషాన్ని ఈ గుటికలు దూరంచేస్తాయి. మూత్రమునకు ముందుగాని, వెనుకగాని తెల్లనిరసివంటి పదార్థంపడటం, ధాతుపలచబడడం మొదలగు వ్యాధులను నాశనముగావించి పురుషత్వాన్ని వృద్ధిపరుస్తుంది. నూతనత్వమును కలిగిస్తుంది. అమితమైన స్ఫూర్తి నిస్తుంది. ముఖము ఎర్రగా సులక్షణంగా దాలుస్తుంది. కొన్నిదినాలు వాడితే చాలు, వీర్యం గట్టిపడి పరిమాణంలో ఎక్కువవుతుంది. వేలకొలదిజనులు ఈ ఔషధమును వాడి పరీక్షించి లాభమును పొందివున్నారు. వెల 80 గుటికలుగల సీసా 1-కి రు 4-8-0 లు. పోస్టుఖర్చులు వేరు. మా యీమందు మత్యాలలో తులతూగదగినది. ఆశతో బదులుకొన్నదోసు లెందరో మోసపడి ఆశావంతులైనారు. అన్యదేశాల్లో కూడా ఈమందు చాలా ప్రఖ్యాతిని గడించింది. ఏ ఔషధాలయంలోనైనా సరే ఇంతటి మంచి లాభకారియైనమందు వున్నట్లయితే ఎవరైనా పరీక్షించి చూచుకొనండి. దీనిని వాడిన నిమ్మట శరీరంలో శక్తి, దేహంలో స్ఫూర్తీ, హృదయంలో యౌవనపుపొంగూ, కలిగించడానికి శక్తి లభించి సంపూర్ణమైన ప్రసన్నత కలుగుతుంది. నేడే యీ మాటల్లోని సత్యాన్ని పరీక్షించి వెంటనే జాబు వ్రాసి తెప్పించుకొనండి.

కస్తూరిమాత్రలు ఈమాత్రలు మంచి సువాసన గలవి. సరియైన సమయంలో మీకు గలిగే ఆయాసాన్ని హరించి మిమ్మలిని రక్షిస్తాయి. శీఘ్రఫలిత మవుతుందనే భయం వుండనేవుండదు. సీసా 1-కి రు 2-0-0 లు. వేలకొలదిజనులు వాడి పరీక్షించిన గుళిక లివి. వీనిలో హానికరమైనవస్తు వేదీలేదు. పోస్టుఖర్చు వేరే. రెండుగాని అంతకు ఎక్కువగాని మందుల నొకేపర్యాయం తెప్పించుకొనేవారికి పోస్టుఖర్చు లుండవు. (2 - 46)

THE ANGLO INDIAN CHEMICAL WORKS (A.P.) Jullundur City.



చల్లపల్లి పమిపరు నయున్న నెలువోలు గ్రామమునద్ద కృష్ణనదిలో చాలాకాలము నుండి దాగియుండి చేపుబడ్డుకువచ్చు, పేకలు, గొర్రెలు, పశువులను అనేకమునుచంపి రైతులకు నష్టము కలుగజేయుచున్న 10 అడుగులు నిడివిగల మొసలిని దక్షిణవల్లూరు ఎస్టేటు రాజాగారయిన శ్రీ రాజా బొమ్మదేవర వెంకటభాష్యకార్లునాయుడు బహద్దరుగారు 5-వ తేదీ రాత్రి కొట్టిరి. 6-వ తేదీ మొసలిని బందరుకు బండీమీద తీసుకువచ్చి గొప్ప వూరేగింపుచేసిరి. 20 సంవత్సరముల ఈమధ్య యింత పెద్దమొసలిని ఎవరును కొట్టలేదనియు తెలియుచున్నది. శ్రీ రాజావారు మొసలిని చంపి గ్రామస్తులకు చేకూర్చిన సహాయమునకు మన్నన వడయుటయేగాక, జిల్లా అధికార్లు, ముఖ్యముగ జిల్లాకలెక్టరుగారయిన రావుబహద్దరు శ్రీ డి. మహంతిగారి అభివందనములకు పాత్రులయిరి. మొసలిని ఏటిబడ్డున పొలములోకి తీసుకువచ్చినప్పుడు తీసిన ఫోటో. శ్రీరాజాగారు మొసలి ప్రక్కగా నిలుచున్నారు.

వాడినవారికి
మంచిలాభము కలుగును



ఎద్దులు లాగుటకు
పవరుతో పనిచేయించుటకు
వీలగునట్లు
తయారుచేయబడినవి

కిర్లోస్కర్ కేంద్రక్షర్సు

ప్రతి విషయములోను నిర్దుష్టముగా తయారుచేయబడి కిర్లోస్కర్ కేంద్రక్షర్లు మిక్కిలి యుత్కృష్టముగా పనిచేయును.

సచిత్రమగు కాటలాగునకు వ్రాసి తెప్పించుకొనుడు:—

KIRLOSKAR BROTHERS, LTD.,
KIRLOSKARVADI.

స్టాకిస్టులు:—మెస్సర్సు ప్యారీ అండ్ కంపెనీ లిమిటెడ్, మద్రాసు అండ్ బెజవాడ బ్రాంచి; మెస్సర్సు కిర్లోస్కర్ బ్రదర్సు లిమిటెడ్, బ్రాంచీ, బెంగుళూరు. మెస్సర్సు రెడ్డిఅండ్ కంపెనీ, తాడిపత్రి. మెస్సర్సు పెంగన్నశెట్టి అండ్ బ్రదర్స్, హోస్పేట.

పంటల పరిస్థితి

ఆంధ్రదేశములో

ఆగస్టు నెలలో

ఆగస్టు నెలలో ఆంధ్రదేశములో వర్షములు సమృద్ధిగా కురిసినవి. ఆ నెలలో ఆంధ్రదేశములో సరాసరి 10 దుక్కుల వర్షము కురిసినది. చిలకూరుపేటకు పోవు రోడ్డుమీద నీరు పారుచుండుటచే బస్సులు రాకపోకలు ఆగిపోయినవి. ఈ వర్షములవల్ల ధాన్యపు పంటలకు, పొగాకు నాగుకునట్టము కలిగినది. రైతులు ఆందోళనపడుచున్నారు.

(స్వ. వి.)

చీరాల

అక్టోబరు 12:— కడచినవారంలో ఈ ప్రాంతమున సుమారు 10 దుక్కుల వర్షము కురిసినది. చిలకూరుపేటకు పోవు రోడ్డుమీద నీరు పారుచుండుటచే బస్సులు రాకపోకలు ఆగిపోయినవి. ఈ వర్షములవల్ల ధాన్యపు పంటలకు, పొగాకు నాగుకునట్టము కలిగినది. రైతులు ఆందోళనపడుచున్నారు.

(స్వ. వి.)

ఎం. ఎస్. ఆనీగారు

అధికారమును స్వీకరించుట

యోటమూరు, అక్టోబర్ 14:— నిన్న సాయంకాలం క్రితంతివార్తద్వారా యిక్కడ ఎం. ఎస్. ఆనీగారు రాజప్రతినిధి కార్యవర్గములో ఇండియన్ హోమ్‌మెంబరు అధికారమును స్వీకరించారు. వీరు రేపు పొద్దున్న యిక్కడినుంచి ఢిల్లీ వెళ్లుతారు.

పాలకొండతాలూకాలో కలరా

పాలకొండ, అక్టోబరు 12:- పాలకొండతాలూకా పిరిపట్టాముకొట్టు సమీప, చీమలవలస గ్రామములలో యిటీవల కలరావ్యాధి పోకటచే, కొందరు మరణించిరి. నిన్నటిదినము బడ్డుమానింగి గ్రామములో కలరావల్ల 5 మంది మరణించిరి.

(ఒ. వి.)

కొల్లూరు చందాదారులకు విజ్ఞప్తి

కొల్లూరు, పరిసర గ్రామముల ందు మా ఆంధ్ర దిన, సచిత్రవార, భారతీమాసపత్రికలకు న్యూస్ వెండరుగా మున్న శ్రీ. కె. సీతారామయ్యగారిస్థానే శ్రీ. యం. వి. రాఘవయ్యగారిని సదరు ఏరియాలో మా పత్రికలను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు 15-10-41 నుండి న్యూస్ వెండరుగా నియమించినామని చందాదారులు గమనింపప్రార్థన. ఇకమీద చందాలను శ్రీ. యం. వి. రాఘవయ్యగారికి చెల్లించి వారిద్వారానే మా పత్రికలను బడయగోరెదము.

మేనేజరు,
ఆంధ్రపత్రిక

గంటల పంచాంగం

శ్రీవ్యమ సం॥ఆశ్వయుజ బ॥ ఏకాదశి
1941 సం॥ అక్టోబరు 16 గురువారం
సు॥ ఏ రా 1-58 మఖ తె 5-1 వర్జ్యం సా 4-57 మొ 6-33 కు.
బు॥ద్వాదశి అక్టోబరు 17 శుక్రవారం
సు॥ ద్వా రా 12-29పుబ్బ తె 4-39వర్జ్యం ప 12-53 మొ 2-24 కు.

ఆంధ్రపత్రిక
1941 సం॥ అక్టోబరు 15-వ తేది
బుధవారము

వరిపంట

"చెన్నరాష్ట్రమున, సాగుబడియగు చుండు విస్తీర్ణమున నూటికి 75 వంతులు ఆహారధాన్యముల క్రింద నున్నను, ప్రతిసంవత్సరము, విదేశములనుండి ఇంకను ఆహారధాన్యములను దిగుమతి చేసుకొనవలసి వచ్చుచునే యున్నది. అదే విధముగ 1939-40 సంవత్సరమున గూడ ప్రజల తిండికిగాను 9 లక్షల టన్నులబియ్యమును బర్మా, సయాం, ఇండో - చైనా దేశములనుండి దిగుమతి చేసుకొనవలసి వచ్చినది. ఈ వత్సరము నౌకాసౌకర్యములు తగ్గి ఆహారధాన్యములను దిగుమతి చేయుట కష్టమయ్యెను. ఇటీవల యుద్ధము ఇతరప్రాంతములకు గూడ వ్యాపించునటుల గన్పించుచున్నది. అందువలన బర్మా సయాం మొదలగు దేశములనుండి దిగుమతులు పూర్తిగ నిలిచిపోవచ్చును." అని హెచ్చరించుచు మదరాసు ప్రభుత్వ వ్యవసాయ శాఖాధికారి గావించిన ప్రకటనను, ప్రజలును, అధికారులును గూడ గమనించవలసియున్నది. భారతదేశము, అందును ముఖ్యముగ చెన్నరాష్ట్రము, వ్యవసాయకదేశము. అట్టిచో, నీప్రాంతములు, ఆహారపదార్థముల కొరకు విదేశములపై నాధారపడవలసి వచ్చుట చాల ఆశ్చర్యముగనే గనుపించును. కాని, దానిని కాదనుటకు మాత్రము వీలులేదు.

చెన్నరాష్ట్రమునేగాక, భారతదేశమునం దింకను పెక్కు రాష్ట్రములయందు, వరి బియ్యమే ప్రజలకు ప్రధానాహారము. ఈ దేశమున 790 లక్షల యకరముల భూమి, అనగా మొత్తము సాగుబడిలో నూటికి 18 వంతులు వరిసాగునం దున్నది. చెన్నరాష్ట్రమున వరి సాగునందున్న విస్తీర్ణము సుమారు 110 లక్షల యకరములు. అయినను, వరిసాగును గురించిగాని, వరిపంటకు సరియగు ధరలు లభించునటుల చేయుటకుగాను ప్రభుత్వమువారి తరపరకును తగిన ప్రయత్నముల గావించి యుండలేదు. భారతప్రభుత్వపు మార్కెటింగు అడ్వైజరుగా రిటీవల బియ్యపు ఉత్పత్తిని గురించియు, వ్యాపారమును గురించియు ప్రకటించిన వేదిక ప్రకారము, అమెరికా జపాను మొదలగు దేశములతో పోల్చిన యెడల, ఈ దేశమున సగటు పంటల పరిమాణముగూడ తక్కువ. జపాను, ఇటలీ, ఈజిప్టులలో యన్-కి 2200 పౌనులవరకును పంట లభించుచున్నది. అమెరికాయందు యన్-కి 1400 పౌనులకు తక్కువ లేదు. బర్మాయందు గూడ 900 పౌనుల వరకు నున్నది. భారతదేశమున మాత్రము యన్-కి 728 పౌనుల లోనే యున్నది. భారతదేశము ఆహారపదార్థములలో స్వయంసమృద్ధము గావలె ననినయెడల, నేటి ఆహారపదార్థముల సాగు విస్తీర్ణమును గాని ఫలసాయమును గాని నూటికి 10 వంతులు వరకైన హెచ్చించుకొనవలసి యున్నది.

గట్టిప్రయత్నములు గావించిన యెడల, ఈ ఆహారపదార్థముల లోటును భర్తీచేసుకొనుట కష్టము గాదు. మదరాసువ్యవసాయశాఖాధికారి యభిప్రాయమున—రైతులు యెరువులను విరివిగ నుపయోగించుచో, ఫణ్ణల సాయము నూటికి 10, 20 వంతులవరకు హెచ్చును. మెక్కువ ఫలసాయము నొసగు కొత్తరకపు వరి విత్తనములనుపయోగించిన యెడల ఫలసాయము మింకను అభివృద్ధి చెందును. ఈ రెండుపద్ధతులను గూడ అవలంబించవచ్చునని మార్కెటింగు అడ్వైజరుగారు సూచించుచున్నారు. చెన్నరాష్ట్రము సంబంధించినంత వరకు సాగుయోగ్యమగు బంజరు భూము లధికముగ లేవనియు, అందుచే, వున్నభూమిలోనే ఫలసాయమును హెచ్చింపవలెననియు, వ్యవసాయశాఖాధికారి దెలుపుచున్నాడు. కాని, వ్యవసాయక ప్రజలు ఆధునిక పద్ధతుల గుర్తించగల్గిన గాని, ఇది సాధ్యమగు కార్యము గాదు. దానికితోడు, క్రొత్తరకపు విత్తనములను యెరువులను కొనుటకు, రైతులకు ఆర్థిక సౌకర్యములను గూడ యేర్పరుచుటవసరము.

ఫలసాయ మధికమగుటవలన, రైతుల ఆదాయముగూడ కొంతవరకు హెచ్చునను మాట నిజమే. కాని ఫలసాయపు విలువయం దత్యధికభాగము రైతులకు లభించినను గాని, పరిస్థితులు సంతృప్తికరముగ నుండునని చెప్పుటకు వీలులేదు. ప్రస్తుతము ఫలసాయపు విలువలో నూటికి 51.5 వంతులకంటె యెక్కువ భాగము రైతులకు ముట్టుట లేదని, మార్కెటింగు అడ్వైజరుగారి నివేదిక దెలుపుచున్నది. వరిపంట విదేశముల కెగుమతియగు సరకు గాదు. ఈ దేశమునను వినియోగము గావలసిన సరకు. అట్టిచో, ధరలలో బాదాపు సగభాగము మధ్యవర్తులకును పెట్టుబడిదారులకును సంక్రమింపవలసిన అవసర మెద్దియు గనుపింపదు. రైతులకు కావలసిన ఆర్థిక సౌకర్యములను, విక్రయ సదుపాయములను కల్పించుచో ఫలసాయపు విలువయందు అత్యధిక భాగము రైతులకు ముట్టునట్లు చేయుట కష్టసాధ్యము గాదు. రాష్ట్రాధికారులు సకాలమున నీ విషయమై తగు చర్య గైకొనదరని నమ్మదము.

విదేశములలో ప్రచారం

భారతదేశమును గురించి తెలిసిన వారు అమెరికాయందు కొలదిమంది మాత్రమే కలరు. వారైనను వాస్తవమును గ్రహించుటకు వీలగుటలేదు. బ్రిటిషు సామ్రాజ్యమందలి తక్కిన యధినివేశములతో భారతదేశము కూడ సమానసహోదానను భవించుచున్న దనియు, భారతీయులు బ్రిటిషు పరిపాలనతో తృప్తిచెంది సర్వవిధముల సుఖజీవనమును గడుపుచున్నారనియు అమెరికా ప్రజలకు నచ్చజెప్పి, అమెరికను ప్రజాభిప్రాయమును తమకు సుముఖముగ జేసికొనుటకు బ్రిటిషు ప్రభుత్వ మెన్నెన్ని పాట్లుపడుచున్నదియు అమెరికా దేశమునుండి తిరిగి వచ్చిన శ్రీమతి కమలాదేవిగారు నిన్న తమ యుపన్యాసములో వివరించిరి. భారతదేశమున సత్వర స్వపరిపాలనను స్థాపించుటకు భారత ప్రజల యనర్హతయే కారణమని నిరూపించుచు, బ్రిటిషు ప్రచురణశాఖామంత్రివర్గము వారు ప్రకటించిన 'ఉపన్యాసకులకు సూచనలను' బట్టియు, ఇండియామంత్రి అమెరీగారు అమెరికనులకు గాను ప్రదర్శించిన రేడియో ప్రహసనమును బట్టియు భారతసమస్యపై అమెరికను ప్రజాభిప్రాయమును గురించి బ్రిటిషు రాజ్యాంగవేత్తలయూరాటము ఈవరకే విదితమైనది. బ్రిటను పక్షమున అమెరికాలో ప్రచారము చేయుటకు వెళ్లిన డస్కూపర్ గారితోను, తక్కిన బ్రిటిషు ప్రచారకులతోను బహిరంగ సభలలో కమలాదేవిగారికి జరిగిన యనుభవములు చదువుట కుత్సాహమును కొల్పుచున్నవి. మన యుద్యమము జవ, సత్వములను కలిగియుండిన ఇతర దేశస్థులెవరేమనుకొనిన మన కేమి యనెడి వైఖరిఅంతప్రశస్తమైనది కాదు. రాను రాను ప్రపంచమంతయు ఏకఖండమగుచున్నది. ఒకదేశమందలిప్రజల జీవితసమస్యలు, సుఖదుఃఖములు వారితో అంతమొందక యావత్ప్రపంచమును కలవరపెట్టుచున్నవి. కావున నలభైకోట్ల ప్రజలకు సంబంధించిన స్వపరిపాలనా సమస్యను గురించి ఇతర దేశముల ప్రజలకు యథార్థమును తెలియజేయుట అవసరమే యగును. దేశములో స్వపరిపాలనా ప్రయత్నముతోబాటు విదేశములందు మన యుద్యమమునకు ప్రతికూలముగ చేయబడు దుష్ప్రచారము నరికట్టుట ముఖ్యవిధాయకము.

భౌతిక సంపదయందును, ఆయుధశక్తియందును మిక్కిలి బలాఢ్యములైన పాశ్చాత్యజాతులు సైతము ధైర్యోత్సాహములు సడలి, ఏవిధముగ శత్రువుకు లొంగిపోయెనో వివరించి ఆయుధబలముపై గాక ఆత్మవిశ్వాసముపై నాధారపడిన ఇండియా చైనాదేశములు అకుంఠిత ధైర్యసాహసములతో ఆత్మోద్ధరణకు పాటుపడుటను శ్లాఘించి శ్రీ కమలాదేవిగారు ఈ రెండుదేశముల భవితవ్యమును ఆశాజనకముగ చిత్రించిరి. భావిప్రపంచపరిస్థితులను, పరిణామతత్వమును అవగాహన చేసుకొనగల భావుకులు పలువురిట్టియభిప్రాయమునే వెల్లడించుచున్నారు. యుద్ధానంతరము బ్రిటిషు సామ్రాజ్యముయొక్క స్వరూపము పూర్తిగ మారునని యు బ్రిటను అమెరికా సంయుక్తరాష్ట్రములాక సమాఖ్యగను యూరపుఖండమంతయు నొక సమాఖ్యగను చైనా ఇండియా బర్మా మలయా ఆఫ్గనిస్థానము నేపాలు మొదలైన ప్రాదేశములన్నియు నొకసమాఖ్యగను యేర్పడునని పండిత జవహర్ లాల్ నెహ్రూ గారు విశ్వసించుచున్నారు. ఏది యెటులున్నను భారతీయులు తమ దేశపురోభివృద్ధిని గురించి నిరాశాపూరితులు కావలసినపని లేదు.

పార్లమెంటరీ కార్యక్రమము

కాంగ్రెస్‌వాదులకు వాక్ స్వాతంత్ర్యమొసంగబడునా?

మహాత్ముడు విషయమును ఆలోచించుచుండుట

వార్ధా, అక్టోబర్ 14:—

కాంగ్రెస్ తిరిగి పార్లమెంటరీ కార్యక్రమము నవలంబింపవలెననియు, రాష్ట్రములలో తిరిగి మంత్రిపదవులు స్వీకరింపవలెననియు ప్రచారము చేయదలచువారికి మహాత్ముడు అనుమతియొసంగు సూచనలు కలవు.

మహాత్ముడు వాక్ స్వాతంత్ర్యమునకై పోరాడుచున్నాడు. అట్టిచో తనతో నేకీభవింపని యితరులకు వాక్ స్వాతంత్ర్యమును ఆయన నిరాకరించునని తోచదు. ఏనను, ఈసమస్య గాంధిమహాత్మునిచే నాలోచింపబడుచున్నది. త్వరలో వార్ధా రానున్న కాంగ్రెసు నాయకులతో మహాత్ముడ్ విషయము చర్చించి యింకు విషయమై ఒకే విధమైన పద్ధతి నిర్ణయింప ప్రయత్నించునని తలపబడుచున్నది.

బొంబాయి, అక్టోబరు 15:—

కాంగ్రెసు ప్రస్తుత కార్యక్రమమును మార్చుకొనవలెనా? రాష్ట్రములలో కాంగ్రెస్ వాదులు తిరిగి అధికారపదవులను స్వీకరించవలెనా అను రెండు సమస్యలు చెరసాలనుండి వచ్చిన కాంగ్రెసు వాదుల మనముల నాందోళనపరుచుచున్నవి. యుద్ధము జరుగుచుండగా కాంగ్రెస్ కార్యక్రమము మార్చవీలులేదని యింకను మహాత్ముడు తలచుచున్నాడు. కొందరు కాంగ్రెస్ కార్యక్రమము మారవలెనని తలచుచున్నారు. ఇటీవల కాంగ్రెస్ వాదులు చాలమంది యిందువిషయమై మహాత్మునికి వ్రాయగా అధికారపదవులు స్వీకరింపవలెననుసూచనను మహాత్ముడు నిరాకరించియున్నాడు.

పూనా ఒడంబడికనిర్మాతయగు శ్రీ సి. రాజగోపాలాచారిగారు రాబోవువారము మహాత్మునితో మాట్లాడనున్నాడు. సర్దార్ పటేలు, బాబురాజేంద్రప్రసాదు, ఆచార్య కృపాలినీ, గారలు గూడ ఆసమయమున వార్ధాలోనుండుదురు. కాంగ్రెస్ కార్యక్రమము మార్చువిషయమై అప్పుడు తప్పక చర్చలు జరుగును. శాసనోల్లంఘన ప్రారంభముకుండియు స్థితిగతులన్నియు సింహావలోకనము గావింపబడునని తలచుటకు బలీయములగు కారణములుకలవు. ఇటీవల మహాదేవదేశాయిగారు మౌలానా ఆజాదు పండితనెహ్రూగారల అభిప్రాయముగూడ కనుగొని యుండిరి. కాంగ్రెసు పార్లమెంటరీ కార్యక్రమము చేపట్టరాదనినోరు శ్రీ సత్యమూర్తిగారు యిదివరకే మహాత్మునిచూచి మాటలాడిరి. ఇచ్చట దేశాయిగారికిని సత్యమూర్తి అసఫాలీగారలకును సంభాషణలు జరిగినవి. అసఫాలీగారు మహాత్ముని చూచుటకు వార్ధా వెళ్లిరి. సత్యమూర్తిగారు నాసిక్ వెళ్లిరి. తిరిగి వచ్చి పిరిరువురు మరలబూలాభాయ్ దేశాయిగారితో మాట్లాడి నిర్ణయమునకు వస్తురు. తరువాత దేశాయిగారు వార్ధావెళ్లి కాంగ్రెస్ వాదులు భారతశాసనసభా సమావేశమునకు హాజరుకావలెనను తన అభిప్రాయమును తెలుపును.

అన్ని రంగములలోను కాంగ్రెస్ వారు పోరాడవలెనను భావమును శ్రీ సత్యమూర్తిగారు మహాత్మునికి తెలిపిరని వార్ధానుండి వార్తలు వచ్చినవి. శాసనసభల నుపయోగించుకొనకుండుట తప్పనియు, కాంగ్రెస్ వాదులను శాసనసభలకు వెళ్లనివ్వవలెననియు సత్యమూర్తిగారు చెప్పినట్లుగూడ తెలియుచున్నది. (అ. ప్రె.)

సింహళ-భారత ఇమిగ్రేషను వడంబడిక

సింహళ భారతీయ కాంగ్రెసు ప్రతినిధులచర్చ

మహాత్మగాంధి, రాజేంద్రప్రసాదు గార్లతో మాట్లాడుట

వార్ధా, అక్టోబర్ 14:—

సింహళంలోని భారత కాంగ్రెసు ప్రతినిధులైన హరిలాలు దేశాయి, సోమసుందరంగార్లు సేవాగ్రామం వచ్చి సింహళంలోని భారతీయుల హక్కులను గురించి నేడు దయరాజేంద్రప్రసాదుగారి తోను నేడు మధ్యాహ్నం గాంధి మహాత్మునితోను మాట్లాడారు

సింహళ ప్రభుత్వ ప్రతినిధుల నివేదిక ఆమోదించబడుట

సింహళ భారత ప్రభుత్వాల ఇమిగ్రేషను వడంబడికను గురించి సింహళ ప్రభుత్వ ప్రతినిధులు సిద్ధపరచిన నివేదికను సింహళమంత్రివర్గం వారు ఆమోదించారని తెలిసింది. నవంబరు నెల మొదటివారంలో సిలోను స్టేటుకౌన్సిలు సభలో మంత్రి సర్ బారసు జయతిలకగారి నివేదికను పురస్కరించి దీ నామోదించవలసిందని ఆ సభవారిని కోరుతారు. ఈ వారంలోనే ఈ నివేదికను సింహళంలోను ఇండియాలోను ప్రకటిస్తారని కూడా తెలిసింది. (అ. ప్రె.)

ఎసెంబ్లీకి కాంగ్రెసువారు వెళ్లవలెనా?

నిర్ణయము పార్లమెంటరీ కమిటీకి వదలబడుట

మహాత్మునికి విజ్ఞాపనములు

వార్ధా, అక్టోబర్ 14:—

భారతశాసనసభయందలికాంగ్రెసుసభ్యులు రాబోవు సమావేశమునకు హాజరు కావలెనాయను విషయమును మహాత్ముడు పార్లమెంటరీ పబ్లికమిటీవారికి వదలివేసెనని పూనాలో తెలిసినవారనుచున్నారు. ఇండో - బర్మా ఒడంబడిక, ఇండో - సిలోను రాయబారములు చర్చింపబడునప్పుడు భారతశాసనసభయందలి కాంగ్రెస్ సభ్యులు హాజరగుట అవసరమని నేను మహాత్ముని కలిసికొని మాటలాడిన సిలోను ఇండియన్ కాంగ్రెస్ రాయబారవర్గమువారును, కొంతకాలము క్రిందట మహాత్ముని కలసికొన్న బర్మా ఇండియన్ రాయబారవర్గమువారును స్పష్టము చేసియుండిరని తెలియుచున్నది. కాంగ్రెస్‌వాదులను సభకు వెళ్లనిచ్చి, ఇండో-బర్మా ఒడంబడిక వారు 'భారతదేశముయొక్క' అసమ్మతిని ప్రకటించుటకు అనుమతి యొసంగవలెనని ఈ రాయబారములవారు మహాత్ముని ప్రార్థించిరని చెప్పబడుచున్నది. (అ. ప్రె.)

భూలాభాయ్ - సత్యమూర్తి సంప్రదింపులు

బొంబాయి, అక్టోబరు 14:—

కాంగ్రెస్ సభ్యులు రాబోవు భారతశాసనసభకు వెళ్లునిమయమై సత్యమూర్తి, అసఫాలీగారలు శ్రీ భూలాభాయ్ దేశాయిగారితో మరియొకసారి సంప్రదించిరి.

మహాత్మునితో మాట్లాడుటకై అసఫాలీగారు నేడు వార్ధా వెళ్లుచున్నాడు. శ్రీ సత్యమూర్తిగారు రేపు నాసిక్‌లో సర్దార్ వల్లభభాయ్‌పటేలుతో మాట్లాడును. వీరు బొంబాయి తిరిగివచ్చిన మీదట శ్రీ భూలాభాయ్ దేశాయిగారితో మాట్లాడి నిర్ణయము గావింతురు.

అసఫాలీ వార్ధాచేరుట

వార్ధా, అక్టోబరు 15:—

బొంబాయిలో శ్రీభూలాభాయ్ దేశాయిగారిని చూచి కాంగ్రెస్ వర్కింగు కమిటీ సభ్యుడగు అసఫాలీగారు నేడు యిచ్చటికి వచ్చిరి. మహాత్మునితో ప్రస్తుత రాజకీయ స్థితిగతులవిషయమై మాటలాడి ఆయన రేపుసాయంక్రము బొంబాయి తిరిగివచ్చును.

అ. భా. కాం. కమిటీసభ

సమావేశపరుపవలెనని 15 మంది కోరుట

ఫార్వర్డ్‌బ్లాక్ అధ్యక్షుని ప్రకటన

లాహోరు, అక్టోబరు 14:—

అ. భా. కాంగ్రెసు కమిటీసభను సమావేశపరుపవలసిన దని కోరుచు యింతవరకు 15 మంది సంతకములుచేసిరని అ. భా. ఫార్వర్డ్‌బ్లాకు లౌక్యాధ్యక్షుడగు సర్దార్ కార్దూలసింగు కాంగ్రీసుగారు ప్రకటించుచున్నారు. సభనుసమావేశపరుపవలెనని 24 మంది సంతకములుచేసి పంపుటో సభ సమావేశపరుపబడవలెనని కాంగ్రెస్ నిబంధనావళిలో కలదు. కాని 40 మందిచేత సంతకములు చేయించి పంపుట తన సంకల్పమని సర్దార్ గారు చెప్పెను. (అ. ప్రె.)

కాంగ్రెసుమంత్రిపదవులు స్వీకరింపవలెను

శ్రీ కోదండరావుగారి విజ్ఞాపనము

వార్ధా, అక్టోబర్ 14:—

వెలుపలనుండుటకంటే అధికారపదవులలో నున్నచో కాంగ్రెస్‌వారు తమ నిర్మాణ కార్యక్రమమును యెక్కువ బాగుగా నిర్వహించి, ప్రజలకు యిప్పటికంటె యెక్కువ సేవ చేయగలుగుదురు. దేశములో స్థితిగతులు విషమించకుండ, మతకలహములు హెచ్చకుండగూడ వారు చేయగలుగుదురు. అని 'సప్రూసభ' విషయమై గతరాత్రి మాట్లాడుచు భారతసేవాసంఘసభ్యుడగు శ్రీ పి. కోదండరావుగారు చెప్పిరి. కాంగ్రెసువారు తమ వివిధకార్యక్రమములను త్వరత్వరగా నిర్వహించి, జనసామాన్యమునకు సేవచేసి, స్వాతంత్ర్యపోరాటము సాగించుటకుగాను కాంగ్రెస్‌వారు తిరిగి మంత్రిపదవులు స్వీకరింపవలెనని ఆయన కాంగ్రెస్ మహాసభవారికి విజ్ఞాపనగావించెను. (అ. ప్రె.)

ఎన్. సత్యమూర్తిగారు

సత్యాగ్రహం చేయగూడదని మహాత్ముడు వ్రాయుట

బొంబాయి, అక్టోబరు 15:—

"మీ శరీరస్థితి చాలా సున్నితంగానున్నదనునన్నూ మీకింకా యెంతకాలంవరకు నికిత్స అవసరమో నిర్ధారణగా తెలియనందువల్లనునూ మీరు మళ్లీ సత్యాగ్రహం చెయ్యగూడదు. మీరు బాగా విశ్రాంతి తీసుకోవలెను. మీ డాక్టరుల సలహాప్రకారమే నడుచుకుంటూవుండవలెను, అని గాంధిమహాత్ముడు సత్యమూర్తిగారికి వ్రాశాడు, (యు. ప్రె.)

డఫ్‌కూపరు దంపతులు

మళ్లీ కలకత్తావచ్చుట

కలకత్తా, అక్టోబరు 15:—

బ్రిటను స్టేటుమినిస్టరు డఫ్‌కూపరుగారును వారి యర్ధాంగియగు పతిగారును డార్జిలింగునుంచి యీవాళపొద్దున్న మళ్లీ కలకత్తావచ్చారు. (అ. ప్రె.)

ఉత్కళంలో మిశ్రమ మంత్రివర్గము

వార్ధా, అక్టోబరు 14:—

గోదావరి మిశ్రగారు ఉత్కళంలో మిశ్రమమంత్రివర్గము నేర్పరచవానికి పూనుకున్నారు. సింగులుఅసెంబ్లీ కాంగ్రెసుపార్టీకి చేరిన పక్షస్త్రీసభ్యురాలుకూడా మిశ్రగారి పార్టీలో చేరినట్లు తెలిసింది. (అ. ప్రె.)

ఆనీ - సర్కారుగార్లు

అధికారమును స్వీకరించుట

అసెంగారిస్థానానికి ఎన్నికలు

ఇండియా గెజెటులో ప్రకటన

ఢిల్లీ, అక్టోబరు 14:—

"రాజప్రతినిధి కార్యసంఘంలో సభ్యులుగా నియమింపబడిన ఎం. ఎస్. ఆనీ, నళిన రంజన సర్కారుగారిళ్లు తమతమ పదవుల అధికారమును స్వీకరించారు.

భారత అసెంబ్లీలో ఆనీగారిస్థానంలో మరికరిని 1-12-1941 వ తేదీలోగా చేరారు ముహమ్మదీయేతర నియోజకవర్గం వారెన్ను కోవలెను" అని ఇండియా గెజెటులో కార్యదర్శివారు ప్రకటించారు. (అ. ప్రె)

ఎమ్. ఎస్. ఆనీగారు

వార్ధా, అక్టోబరు 15:—

రాజప్రతినిధి కార్యనిర్వాహక వర్గసభ్యులైన గౌ॥ ఎమ్. ఎస్. ఆనీగారు నేడు ఉదయము వార్ధామీదుగా ఢిల్లీ వెళ్లిరి. ఆయన నేడు నాగపూరులో ఆగి రేపు ఉదయము ఢిల్లీ జేరును.

★ వ్యాఖ్యలు - విమర్శలు ★

ఇంకా నాయకులు, అ. భా. కాంగ్రెసు సంఘ సభ్యులు, భారత శాసనసభా సభ్యులు, రాష్ట్ర శాసనసభల సభ్యులు యెంతమందో కారాగారాలలో మగ్గుతున్నారు. ఆ కారాగారాలే వారికి విద్యాపీఠాలు, శాంతి నికేతనాలు, సాధన ఆశ్రమాలు, కాంగ్రెసు నిలయాలు, శాసనసభలుగా వచ్చు. వారక్కడ యెన్నో భాషలు విద్యలు నేర్చుకో వచ్చు. ఆత్మ విజ్ఞాన ధనాన్ని సంపాదించవచ్చు. ఆ జీవితాన్ని ఆనందంతో అనుభవించు చుండవచ్చు. కాని వారేఆశయముతో అక్కడికి పోయినారో ఆ ఆశయము సఫలం కానంతకాలం యిప్పుడు కారాగారాలలో ఉన్నవారికి బైటికి విడుదలైవచ్చినవారికిగూడా మనశ్శాంతి ఉండదనేమాట మాత్రం తథ్యం. అందుచేతనే కాంగ్రెసు కార్యక్రమవిధాన పునరాలోచనాందోళనబయలు దేరింది. శ్రీ సత్యమూర్తిగారు అందుకు దారితీసారు.

* * *

శ్రీ సత్యమూర్తిగారి కిది కొత్తగాదు. ఇదివరలో కాంగ్రెసు అసెంబ్లీ యెన్నికలలో దిగటానికి, రాష్ట్రశాసనసభలందు మంత్రివర్గాలు స్థాపించటానికి చాలా పనిచేసి కాంగ్రెసు పార్లమెంటరీ కార్యక్రమంలో దిగటానికెంతో కష్టపడ్డవారు. ఆ మనస్సు యెప్పుడున్ను పార్లమెంటరీ తత్వంలోనేనడుస్తూఉంటుంది. తద్భిన్నంగాకొంతకాలంప్రవర్తించిందంటే కాంగ్రెసు శిక్షణ నతిక్రమించకుండా ఉండటానికే అందుచేత వారు యిటూఅటూగూడా ఉంటారు. ఇప్పటికీ కాంగ్రెసును విచ్ఛిత్తిచేయటంగాని, కాంగ్రెసు నుంచి విడిపోవటంగాని వారికి యిష్టంలేదు. అయితే కాంగ్రెసులోనే ఒకవిధమయిన పరివర్తనం కలిగే పరిస్థితిలో మాత్రం యెవరో ఒకరు దారితీయకతప్పదు. ఆగౌరవం శ్రీ సత్యమూర్తిగారికేదక్కుచున్నది. ఇప్పుడే విధంగా పరిణమిస్తుందో చూడాలిసిఉంటుంది.

* * *

కాంగ్రెసు సభ్యులు యీ సారి భారతశాసనసభా సమావేశాలకు హాజరుకావాలనీ, రాష్ట్రశాసనసభలలో మంత్రివర్గాలు నిర్మించాలనీవారు ప్రచారం ప్రారంభించారు. ఆమాట గాంధి దెవిని వేసి వాదించి నమ్మించిరావాలనే సేవాగ్రామం పోయినారు. ఇంకా ప్రకాశంపంతులుగారు, శ్రీ రాజగోపాలాచారిగారు పోనున్నారు. వీరితోగూడా చర్చలుజరిపి గాంధిమహాత్ముడు నిర్ణయానికిరావచ్చు.

* * *

ఏకార్యక్రమమైనా సర్వకాలాలకు ఒకటిగా నడవటానికి వీలుండదు. సమయాన్నిబట్టి పరిస్థితులనుబట్టి మార్చుకోవలసిందే. అది సాధారణధర్మం. కాంగ్రెసు అసహాయవిధానాన్నానుసరించినా, పార్లమెంటరీ కార్యక్రమాన్ననుసరించినా స్వాతంత్ర్యం కోసం, ప్రజాక్షేమం కోసం తప్ప మరే ప్రయోజనంకోసం కాదు అయితే రెండున్ను ఒక అరలో మాత్రం యిమడవు. ఏదో ఒకటే అనుష్ఠేయం. ఆ నియమాన్ని అఖిల భారత కాంగ్రెసు సంఘం సమావేశమై నిర్ణయించాల్సి ఉంటుంది.

* * *

రాష్ట్రాలలో మంత్రివర్గాలను కాంగ్రెసువారు మళ్లీ నిర్మించాలనే విషయం మాత్రం అంత సులభమైందికాదు. భారతశాసనసభలకు కాంగ్రెసు సభ్యులు పోవాలా వద్దా అంటే ధర్మాన్ని బట్టిచూస్తే రాష్ట్రాలలో యేవిధానం అవలంబిస్తే తదనుకూలంగానే అదిన్నీ ఉండటం న్యాయం. అక్కడ యిక్కడా గూడా ప్రజల ప్రతినిధులమాటకు విలువ అధికారం లేకపోతే చేసేదేమిన్నీ లేదనిన్ని తెలిసిందే. అయినా భారత శాసనసభలకు పోయి ప్రభుత్వచర్యలను విమర్శిస్తూ కొంతవరకు ప్రజాహిత కార్యాలకుతోడ్పడవచ్చు. అమాత్రం రాష్ట్రాలలోను చేయవచ్చునేమో కాని బ్రిటిషుప్రభుత్వం యేమాత్రం ఒక్క విషయైనా తమపట్టును విడువకుండాఉంది. రాజకీయ ఖైదీలను విడుచులచేయాలనే ఉద్దేశం వారిలో యేకోశానా కనబడటం లేదు. అటువంటి పరిస్థితిలో ఒకవేళ కాంగ్రెసు భారత శాసనసభ్యులను యీ సమావేశానికి హాజరుకావలెనని అనుజ్ఞనిచ్చినా విడుదలచేస్తారనే నమ్మకం కలగటంలేదు. కాంగ్రెసుబలం పూర్తిగా లేకపోతే పోయి చేసేది యేమనిపిస్తుంది. కొత్తగా వచ్చిన వైస్రాయి కౌన్సిలు సభ్యులు యేమిచేస్తారో అని పరీక్ష కోసం మాత్రం పోనవసరంలేదు. బ్రిటను రాజకీయ ఖైదీలను విడుదల చేసి సుహృద్భావాన్ని యేమాత్రము కనబరచినా శ్రీ సత్యమూర్తిగారి ఆలోచనలను కాంగ్రెసు పరిశీలించవచ్చు.

* * *

ఈ విషయాలన్నింటికీ గూడా మతసమస్య పరిష్కారం చేసుకోటం ముఖ్యమని తేలుతున్నది. అందు కిది సమయమంటున్నారు సెంట్రలు అసెంబ్లీ కాంగ్రెసు నేత, కాంగ్రెసు వర్కింగు కమిటీ సభ్యులు అయిన అసఫాలీగారు, మహమ్మదీయులు హిందువులు అన్ని మతములవారు యేకమనుటకు తగ్గ సమయం యిదే అనటంలో సమీప ప్రాచ్య మధ్యప్రాచ్య మహమ్మదీయ దేశముల పరిస్థితిని వారు దృష్టాంతించారు. భారతదేశంలో యేకభావం యేర్పడితే యీ దేశానికి, సమీప దేశాలకు గూడా మంచిదనే ఉద్దేశం యిప్పటికైనా వ్యాపిస్తే మంచిదే అసఫాలీగారు యీ సమస్యను సాధించటానికి నూత్నమార్గాన్నేమిన్నీ వివరించలేదు. కాంగ్రెసు యిదివరకు అందు ప్రయత్నించి విఫలమైన సంగతీ వారికి దెలిసిందే. ఏ విధంగా ప్రయత్నాలు జరగాలో ఆలోచించి అందుకువారు ప్రయత్నిస్తే అన్ని సమస్యలు పరిష్కారమవుతాయి

* * *

మన్యేఇండియా హిందీసాహిత్య సమ్మేళనంలో హిందీ-ఉరుదూవివాదం లేకత్తింది. హిందీని భారతదేశానికంతకూ సర్వసామాన్యభాషగా చేస్తూ దాన్ని హిందూస్థానీ అనేటప్పుడు యీవివాదం అనవసరమే. మద్రాసులో దక్షిణభారత హిందీప్రచార సంఘంవారు ప్రచురించేవాచకపుస్తకాలలో ఉపయోగించిన భాష ఉరుదనీ హిందీకాదని, దాన్ని పరిష్కరించాలనీ ఒక తీర్మానం చేసారు. కాని యెక్కువ సంస్కృత మిశ్రమంకాకుండా, పర్షియను గాకుండా వాడుకలో సక్కగా అందరికీ తెలిసేభాషలో ఉత్తర హిందూస్థానంలో అందరికీ తెలిసేభాషలో వాచకాలను ప్రచురించారు. వాటిని చదవటంవల్ల ఆ భాషను నేర్చుకోవటంవల్ల వివిధ రాష్ట్రాలవారికి ఒకటే సమానభాష ప్రవర్తమవుతుంది. అచ్చమైన హిందీని కావాలంటే వేరే నేర్చుకోవచ్చు. ఈ విధంగా హిందూస్థానీ భాషప్రచారం గావటంవల్ల వచ్చిన ప్రమాదమేమిన్నీ లేదు.

మాస్కోయుద్ధము విషమ మగుచున్నది

ప్రఖ్యాత బొరోడినో క్షేత్రమున టిమొషెంకో సేనలు నిలబడుట

కాలినిన్‌మార్గముగా తూర్పునుండి మాస్కోను చుట్టివేయు యత్నము

మరియుపోలును రష్యనులు ఖాళీచేసిరి

లండను, అక్టోబరు 15:—

మాస్కోయుద్ధము అతి విషమస్థితికి వచ్చుచున్నది. సోవియటు ముఖ్యపట్టణమైన మాస్కోకు 60 మైళ్లు పడమట ముందుకు దూకుచున్న జర్మనుసేనలను మార్షలు టిమొషెంకో ఎదిరించి, వారి గమనమును ఆపెను. పూర్వం నెపోలియను మాస్కోపై దండెత్తి నప్పుడు చరిత్రప్రసిద్ధి పొందిన బొరోడినో యుద్ధక్షేత్రమున అతనిసేనలు ధైర్యంగా నిలబడినవి. యావత్తు రంగమున తీవ్రయుద్ధము జరిగినట్లు మరల సోవియటు నడిరాత్రి ప్రకటన తెలుపుచున్నది. వ్యాజమా, బ్రియాంస్కు, కాలినిన్‌వద్ద మరి దారుణముగా జరిగినది. మాస్కో-లెనిన్‌గ్రాడు రైలుమార్గమున మాస్కోకు వాయవ్యముగా 110 మైళ్లలో నున్న కాలినిన్‌ను ప్రస్తావించుట ఇదే తొలిసారి. ఈ పట్టణముచుట్టు యుద్ధం జరగుచున్నట్లు ప్రకటింపబడుటవల, జర్మనులు మాస్కోను ప్రక్కగా దాటి తూర్పునుండి దానిని చుట్టివేయ యత్నించుచున్నారని సూచన యగుచున్నది.

తీవ్రమైనపోరాటం తర్వాత రష్యనులు మరియుపోలును ఖాళీచేసిరి. రష్యను విమానములు జర్మను విమానములపై మరికొన్ని జయములు పొందినట్లు మాస్కో తెలిపినది. ఆదివారంనాడు 89 జర్మను విమానములు కూల్చబడినవి. 23 రష్యనువిమానములు నష్టమైనవి. మాస్కోదగ్గర 8 జర్మనువిమానములు కూల్చబడినవి. "మాస్కోను రక్షించుచున్న ఎర్ర సైనికులందరు వెనుకకు నడవకుండ నిలిచి యుద్ధంచేయవలసినదని మాస్కోరేడియో ఉత్తరువుచేసినది."

లండను, అక్టోబరు 15:—

మరియు పోలుపట్టణమును ఖాళీచేసినట్లు సోవియటు నడిరాత్రి ప్రకటన తెలిపినది. అందిట్లు చెప్పబడెను- "అక్టోబరు 14 న మా సేనలు శత్రువుతో యావత్తు రంగమునపోరాడినవి. ముఖ్యంగా వ్యాజమా (బ్రియాన్స్కు), బ్రియాంస్కు, కాలినిన్ వైపుల యుద్ధం అతి భీకరముగా జరిగెను. "అక్టోబరు 12 న 89 జర్మను విమానములు నాశన మొనర్పబడెను. అందులో 27 ఆకాశ యుద్ధములందును, 62 శత్రు విమాన భూములందును నాశన మొనర్ప బడినవి. మాకు 23 విమానములు నష్టమైనవి. "అక్టోబరు 14 న మాస్కో సమీపమున 8 జర్మను విమానములు కూల్చబడినవి"

13 వేల జర్మనులు హతశేషులైరి

అనుబంధ ప్రకటనలో ఇట్లు తెలుపబడెను:—

"మంగళవారంనాడు యుద్ధరంగం పడమటివైపున 13000 మంది జర్మను సైనికులు, అధికారులు హతులైరి, లేదా గాయపడిరి. ముందుకు సాగివచ్చుచున్న శత్రువును మా సేనలు మొండిగా ప్రతిఘటించుచునే యున్నవి. నిన్నటిరోజున అనేక జర్మను సైనికుల శవములు, నడవని టాంకులు, లారీలు, మోటారుసైకిళ్లు మా రక్షణలదగ్గర మార్గములందు రస్తాలలో గుంటలలో పడియుండినవి. ఒకభాగమున చొరబడుటకు శత్రువు 23 టాంకులను 200 మోటారు సైకిళ్లను, ఒక కాల్బల దళమును దూకించెను. మా దళములు వాటిని ఎదిరించినవి. మా కందకములను సమీపించకముందే 9 టాంకులు కుంటువడినవి. లెక్కనవి పెట్రోలు సీసాలతో, చేతి గుండ్లతో నాశన మొనర్ప బడినవి. టాంకులరక్షణ క్రింద ముందుకు సాగవెంచిన జర్మను కాల్బంటులు మా అగ్నిగోళములకు బలియై చాలానష్టము పొందిరి. 700 జర్మను సైనికులు అధికారులు యుద్ధక్షేత్రమున నుండిరి. ఈ చర్యలయందు మా సైనికులకు విమానములు బాగా సహాయపడుచుండినవి. పోరాట విమానములు, బాంబర్లు శత్రుసేనలు మందుసామగ్రిగుట్టలపై జయప్రదంగా దాడిజరిపినవి. శత్రుపాంజరుసేనలపైన, శతఘ్నిదళములపైన మాపోరాటవిమానములు అనేక దెబ్బలు తీసినవి.

కొత్తరష్యనుసేన చేరుట

అసలు కొత్త సోవియటుసేన ఒకటి మాస్కోరంగమున మంగళవారంనాడు యుద్ధంలోనికి దూకెనని నేషనల్ బ్రాడ్‌కాస్టింగు కేడియోవ్యాఖ్యత మార్టిన్ అగ్రాంస్కి అంకారానుండి తెలిపెను. అంకారాలోని రాజ్యతంత్రజ్ఞులకు మాస్కోలోని ఫారిన్ మిలిటరీ మిషనువారు తెలిపినవార్తను అతడు చెప్పెను. నేడు (బుధవారం) మాస్కోకు వైఋతిన 60 మైళ్లదూరమున జరుగుచున్న యుద్ధంలోనికి మరిరెండుకొత్త ఎర్రసేనలు రానున్నవనికూడ ఆవార్తలో తెలుపబడెను.

మాస్కోను జర్మనులు పట్టుకొనలేరు

మాస్కోలో రాయిటరు స్టాఫ్ విలేఖరి ఇట్లు తెలుపుచునాడు:—

"మాస్కోను జర్మనులు ఎప్పటికినీ పట్టుకొనలేరని మాకు తేలినది", అని సోవియటు ప్రతినిధి లాజవస్కీ ఒకప్రశ్నకు జవాబిచ్చుచు చెప్పెను.

"దినదినానికి జర్మనుగమనము మందగించుచున్నది. దినదినానికి శత్రువుకు నష్టమెక్కువవుతున్నది. జర్మనులుఆకాశాధిపత్యమును సాధించలేదు. సోవియటు విమానములు గొప్పగా పనిచేస్తున్నవి. ఒక్కదినమున 122 జర్మను విమానములు నాశన మొనర్పబడినట్లు సోమవారంనాటి సోవియటు ప్రకటనలో తెలిపినసంగతి గమనింపదగినది. మాస్కోనగరమునుండి మేము ఎట్టికష్టము లేకుండా స్త్రీలు, పిల్లలు, ముసలివారినిఖాళీ చేయగలుగుచున్నాము. దానినిబట్టి మారహదారులు అంతరాయములు లేకుండ నున్నవని రుజువు కాగలదు. జర్మనులు ఆకాశాధిపత్యం పొందలేదు. వారి విమానములు పలుమారు మాస్కోచేర యత్నించినవి, కాని శివారులలోనికి మాత్రమే చేరగలిగినవి." అని లాజవస్కీ చెప్పెను.

మాస్కోకు 63 మైళ్లదూరమున గొప్ప యుద్ధము

లండను, అక్టోబరు 14:—

న్యూయార్కు పత్రికలలో పెద్ద అక్షరాలశీర్షికలతో మాస్కోకు పడమట 63 మైళ్లు దూరమున ఒక గొప్ప యుద్ధంజరుగుచున్నట్లును, బొరోడినోవద్ద నాజీలను వెనకకు తరిమినట్లు సోవియటువారు చెప్పుకొన్నట్లును, మాస్కో వెలపలి కడపటిరక్షణలను దెబ్బతీయగలంత దూరమునకు తమ శతఘ్నులు చేరినవని నాజీలు చెప్పుకొన్నట్లును ఒకవార్త ప్రకటింపబడినది.

సైబీరియాలో చాలా చలి

సైబీరియాలో అమిత చలిగానున్నట్లును, చాలాభాగములందు శీతోష్ణము సున్నకు క్రిందుగా 21 డిగ్రీలుగానున్నదని ఖాబరావుస్కు వైర్లెగుస్టేమను తెలిపింది.

వాయవ్య రంగమున శత్రువుకు నష్టము

సోవియటు మిట్ట మధ్యాహ్న ప్రకటన యిట్లు తెలిపినది:—

"అక్టోబరు 13 రాత్రి మాసేనలు యావత్తు రంగమున శత్రువుతో పోరాడినవి. పడమటి వైపున ముఖ్యంగా యుద్ధం దారుణముగా నుండెను."

అనుబంధప్రకటన ఇట్లు తెలిపెను!—

వాయవ్య రంగమున ఒకచోట శత్రువు దాడి ప్రారంభించగా, సోవియటు శతఘ్నులు తీవ్రంగా పనిచేసినవి. శత్రువుకు గొప్ప నష్టము కలిగెను. అనేకదినాలలో కలిసి, మొత్తం అయిదువేలమంది జర్మనులు హతులైరి, లేదా, గాయపడిరి. ఒక సోవియటు శతఘ్నిదళం మాత్రమే 18 టాంకువిధ్వంసక శతఘ్నులను, అనేక పెద్ద ఫిరంగులను, 3 కందక శతఘ్ని స్థావరములను, 22 మరఫిరంగి స్థావరములను నాశన మొనర్చినది. లెనిన్‌గ్రాదు యెడుట సోవియటు విమానములు, శతఘ్ని, టాంకుదళములుకూడ చురుకుగా పనిచేసినవి. కొత్త స్టార్మర్విక్ డైవుబాంబర్లు శత్రుసేనలతో నిండిన 120 లారీలను, 10 పెట్రోలు లారీలను అనేక టాంకులను నాశనం చేసినవి. వైఋతి రంగమున శత్రుసైన్య నివహములపై, టాంకు శ్రేణులపైన కందక పెద్ద ఫిరంగిదళములపైన సోవియటు విమానములు గట్టి దెబ్బతీసినవి. అక్కడి విమానాశ్రయములపై దాడియందు 9 శత్రువిమానములు నాశన మొనర్పబడినవి. వాయవ్యభాగమున మరొక విమానాశ్రయంలో 12 జర్మను పోరాట విమానములు నాశన మొనర్పబడినవి.

బ్రియాంస్కుభాగమున జర్మనులకు గొప్ప పరాజయం

లండను, అక్టోబర్ 14:—

బ్రియాంస్కురంగమున ఇటీవలి పోరాటమునందు జర్మనులకు గొప్ప పరాజయము కలిగిందని మాస్కోలోని రాయిటరు విలేఖరి తంతినిచ్చుచున్నాడు. యెరెమెంకో సేనాని దళములమ చాలా పెద్ద శత్రుసేనలు వెనకముండి చుట్టివేసి, ఒంటరి జేయుచున్నట్లుండెను. అప్పుడు యెరెమెంకో స్వల్ప సేనలు ముఖాముఖి గుప్పించి, తనసేనలన్నిటిని ఇటు త్రిప్పి యుద్ధం సాగించెను. అనేక జర్మనుల సేనలను హతమొనర్పి, అనేక టాంకులను నాశనముచేసిరి. శత్రువు చుట్టివేయు యత్నమును మానవలసివచ్చెను.

జర్మను ప్రకటన

బర్లిను, అక్టోబరు 14:—

హిట్లరు మకాముండి జర్మను హైకమాండువారు ఇట్లు నేడు ప్రకటించిరి:—

"తూర్పున యుద్ధచర్యలు నిర్ణయించిన విధంగా జరుగుచున్నవి. బ్రియాంస్కు ప్రాంతమున చుట్టివేయబడిన శత్రుసేనలు అనేకజట్లుగా చీల్చబడినవి. వాటిని రూపుమాపుని క్రమంగా బాగా సాగుచున్నది. బ్రియాంస్కు, వ్యాజమా రంగములలో పట్టుకొన్న ఖైదీల సంఖ్య ఇప్పుడు 3 లక్షల 50 వేలకు మించినది."

వ్యాజమాప్రాంతసేనల నాశనము

హిట్లరు మకాముండి జర్మను హైకమాండువారు ఈక్రింది ప్రత్యేక ప్రకటన చేసిరి:—

"వ్యాజమా భాగమున చుట్టివేయబడిన రష్యనుసేనలు తుత్తునియలుగా నాశన మొనర్పబడినవి. బ్రియాంస్కు ప్రాంతమున చుట్టివేయబడిన సోవియటుసేనలు శిథిలముకానున్నవి. ఈ రెండు యుద్ధములందు 5 లక్షలకుపైగా ఖైదీలను పట్టుకొంటిమి. ఆసంఖ్య హెచ్చుచున్నది. రష్యాయుద్ధమున మేము పట్టుకొన్నమొత్తం ఖైదీలసంఖ్య 80 లక్షలకు చాలామించినది"

మధ్యరంగమున యుద్ధకేంద్రీకరణ

లండన్, అక్టోబరు 14:—

రష్యా యుద్ధరంగమున సంచలనమంతా మధ్యభాగమున జరుగుచున్నట్లున్నది. ఇతరచోట్ల చాలాకొద్దిగానున్నది. అని లండను అధికారబృందములకు వచ్చిన భోగట్టాబట్టి తెలుస్తున్నది. మాస్కోకొరకు జరుగుచున్న యుద్ధమునందు జర్మనులు త్వరగా నిర్ణయం తేల్చ యత్నించుచున్నారు. ఆ యుద్ధము ఉగ్రస్థితికి వచ్చుచున్నది.

గోస్లావా—మాస్కో మార్గమున జర్మనులు ఒక ఇరుకురంగమున చాలా బలముతో ముందుకు సాగి మాస్కోకు పడమట 65 మైళ్లలో నున్న మోజెలుస్కు చేరిరి. కాని వెనకకు తరుమబడిరి. యుద్ధం తీవ్రంగా జరుగుచున్నది.

బ్రియాంస్కువద్ద పరిస్థితి సరిగా తెలియుటలేదు.

ఓరెలు ప్రాంతమున జర్మనులు గట్టి దాడులు జరుపుచున్నారికట్టబడుచున్నట్లున్నది.

రేజెవు వైపునకు జర్మనులు కొంత ముందుకు సాగినట్లు తెలిసినది.

మూడు శత్రునావలు ముట్టడింపబడుట

—(o)—

మధ్యధరాసముద్రంలో బ్రిటిషు జలాంతర్గాముల విజయం

రెండునావలు మునిగెను

లండన్, అక్టోబరు 14:—

నాకా మంత్రివర్గం యీవారళ (మంగళవారం) ఉదయమున యీ క్రింది ప్రకటన గావించెను:

మధ్యధరాసముద్రమున బ్రిటిషు జలాంతర్గాములు జయప్రదంగా మరి మూడు శత్రుసస్లైనావలనుముట్టడించెను. సామాన్య పరిమాణంగల ఒకభాగ ఓడ, 3000 టన్నుల నావ మునుచబడెను. దాదాపు 4000టన్నుల బరవుగల మూడవనావపై ఆనేకటార్పెడోలు ప్రయోగింపబడెను. కడపటిసారి దానిని చూచినపుడు ఆనావ భూమిలోచొచ్చుకొనియుండెను.

డచ్చిజలాంతర్గాము శత్రునావను ముంచెను

లండన్, అక్టోబర్ 14:—

మధ్యధరాసముద్రమందు బ్రిటిషునావలతో వ్యవహరిస్తుండిన నాకడచ్చి జలాంతర్గాము దాదాపు 8500 టన్నుల శత్రుసస్లయి నావను టార్పిడోచేసి ముంచినట్లు నెదర్లాండ్సునాకా మంత్రివర్గం ప్రకటించెను.

పట్టుకోబడిన నాజీనావ

బోస్టనుకు తేబడుట

బోస్టన్, (మాసచ్యుసెట్సు) అక్టోబర్ 14:—

గ్రీన్లెండు తీరమున నార్వేపతాకం ఎగరవేస్తూ వెళ్లుచుండిన నాజీసస్లయి నావ నొకదానిని అమెరికా కోస్తారక్షణనావ యొకటి పట్టుకొనెను. ఆ నావ యిపుడు బేర్ అనే అమెరికానావ కాపలాక్రింద బోస్టనుకు తేబడెను. నాజీసస్లయి నావ "బస్కో"యను పేరుగలనావయని గుర్తుపట్టబడెను. నావలో నుండినవారిని ఇమిగ్రేషను స్టేషనుకు చేర్చిరి

కొన్నాయిలోని 4 నావలు ముంచబడెను

బ్రతికినవారు లిస్బన్‌చేరుట

అజోర్సుకు వందమైళ్లలో సంభవం

లిస్బన్, అక్టోబరు 14:—

అజోర్సుకు వందమైళ్లదూరమున వెళ్లుచుండిన నొక కొన్వాయిలో 4 నావలు ముంచబడెను. ఆ నావలకు సంబంధించిన నావికులలో 80 మంది మాత్రమే సురక్షితముగా కార్వల్హో అనుజోస్టివారిచే లిస్బన్ చేర్చబడిరి.

మొదట 100 మంది సురక్షితముగా పడవలు ఎక్కిరి. కాని ఆ పడవలు పాండిడెల్గాడో చేరేలోగా ఆకలి దప్పిక బాధలతో 20 మంది చనిపోయిరి. మిగిలినవారందరిని బ్రిటిషు నావికుల ఇన్‌స్టిట్యూటు ఆదరిస్తున్నది

రష్యాయుద్ధస్థితి

చర్చిలుగారు ఏమిచెప్పనని

హాలిఫాక్సు ప్రభువు మాటలపై సభ్యుల ఆగ్రహము

లండన్, అక్టోబరు 14:—

ఇవాళ కామన్సుసభలో రష్యా యుద్ధ పరిస్థితినిగురించి ఏమైనా చెప్పెదరా, అని కార్మికసభ్యుడు షిన్వెలుగారు అడుగగా చర్చిలుగారు ఏమీచెప్పనని. "ఈ గొప్ప యుద్ధమును నడుపుచున్న రష్యను హైకమాండువారికి ఆసంగతి వదలవలసియున్నది. ఈ సమయమున వారి ప్రకటనలకు మించినేనేమీ చెప్ప పూనుకొనగూడదు" అని ఆయన చెప్పెను

రష్యాకుచేసే సహాయము యొక్క పరిణతి, శీఘ్రతనుగురించి దేశములో చాలా ఆందోళనఉన్నదనితమకు తెలుసునాయని షిన్వెలుగారు మరొకప్రశ్న వేయగా ఈవ్యవహారములందుకు తమకొక్కరికే అడుర్దా ఉన్నట్లు షిన్వేలుగారనుకొనగూడదని ప్రధాని జవాబిచ్చెను. ఈ సంగతి గురించి ప్రస్తుత సమయమున బహిరంగంగా గాని రహస్యంగాగాని చర్చజరుగుట తమ కిష్టము లేదని చర్చిలుగారు చెప్పిరి.

యుద్ధమంత్రివర్గమునందలి సభ్యులు శత్రువుపై ఎక్కడదెబ్బతీయవలని ఆయాచితముగా శత్రువుకు హామీ యిచ్చుట వివేకమని చర్చిలుగారు భావింతురా? ఇందుగురించి హాలిఫాక్సు ప్రభువుగారు అమెరికాలో చెప్పిన మాటలు మీదృష్టికి వచ్చినవా? ఈవిధమైన విషయములలో చెడ్డరికార్డు గలవాడు బాధ్యత లేకుండ శత్రువు హామీ యిచ్చుట గురించి దేశానికి ధైర్యం ఇస్తారా?" అని కార్మిక సభ్యుడైన అన్యూరిన్ బెవాన్ గారు అడిగిరి. చర్చిలుగారు— "యునైటెడు స్టేట్సులో మన రాయబారిగనున్నవారిని బెవాన్ గారు దోషించినందుకు చింతిల్లుచున్నాను"

బెవాన్ గారు—ఈ నిందమరుజువు చేయుటకు నాకు, నాతోడి సభ్యులకు త్వరగానే ప్రధానిగారు అవకాశమిస్తారా?

అట్లా చేయవలసిన అగత్యము నాకేమీ కనబడుటలేదు. అని ప్రధానిగారు జవాబిచ్చిరి.

ఆంగ్లపత్రికలు ప్రధానిని సమర్థించుట

లండన్, అక్టోబరు 15:—

రష్యా యుద్ధస్థితిగురించి ప్రకటన చేయబడును, కామన్సులో చర్చించునవకాశముండగుటను ప్రధాని చర్చిలు నిరాకరించియుండెను. ప్రధాని వైఖరిని మైమ్సు పత్రిక సమర్థించుచు "ప్రధాని వైఖరి ఆశ్చర్యముగాని, ఎక్కువ ప్రతిఘటన గాని కలుగజేయవలసిన పనిలేదు" అని చెప్పుచున్నది.

మరియు పత్రిక యిట్లు వ్రాయుచున్నది:- ఇట్టిచర్చ రెండువిషయములపై జరుగవలసియుండును. అనగా రెండువిషయములలో నొకదానిపైన జరుగవలెను. ప్రస్తుత స్థితిగతులలో మన యుద్ధకార్యముల పరమావధి యేమి అనునది మొదటివిషయము. కాని యిందువిషయమై ప్రకటింపవలసిన భేదాభిప్రాయము లేమియులేవు. మనకు చేతనైనన్ని ఆయుధములు పంపి రష్యాకు సర్వశక్తులతోడ్పడుటవిషయమై అందరు ఏకాభిప్రాయులుగా నున్నారు. రష్యాపై ఒత్తిడి తగ్గించుటకు జర్మనీపై దండయాత్ర చేసిచూడవలెననుటకంటె యెక్కువఅడుగుట లేదు. స్థితిగతు లెంత విషమముగా నున్నవో గ్రహించి దేశప్రజలు యుద్ధసామగ్రి ఉత్పత్తి యందు రాత్రింబవళ్లు పనిచేయుచున్నారు. ప్రజలే యింతతీవ్రముగా కృషిసలుపుచుండ, బ్రిటిషు మంత్రులు తమ బాధ్యతను సరిగా నుత్తరించుట లేదని యనుట హాస్యాస్పదముగా నుండును.

ఏవిధముగా యుద్ధములో మనకు విజయము కలుగును అను విషయమై సభలో చర్చించుట నిరుపయోగమని వేరుగా చెప్పనవసరములేదు; అని పత్రిక వ్రాయుచున్నది.

డెయిలీ టెలిగ్రాఫు

డెయిలీ టెలిగ్రాఫు, మార్నింగ్ పోస్టులు గూడ పైమ్సు వ్రాసినమాదిరిగానే వ్రాయుచున్నవి. "యుద్ధవిధానమును ప్రకటించుట జెట్టియని విలేఖకులు గ్రహింతురు. పార్లమెంటరీ చర్చవలన యుద్ధము అట్లు జరుగవలెను, ఇట్లు జరుగవలెను అని నిర్ణయించుట దుర్ఘటము. ఎక్కడ పోటు గావింపవలెనో యుద్ధమంత్రివర్గమునకు నేర్పగలమని తలచునంతటి బుద్ధిహీనులుగా మనలో కొందరున్నారు. చాలా విషమస్థితి యేర్పడిన మాట వాస్తవమే దానిసెదుర్కొన మనము త్యాగము దీక్ష చూపవలసిన సమయము వచ్చినదన్నమాట గూడ నిజమే. కాని ఈత్యాగము, ఈదీక్ష, యింతవరకేమియు ఉపయుక్తమైనది చేయబడలేదు. ఫలప్రదంకాగలపనులను ప్రభుత్వవారు చేయలేదు అనిచెప్పుచుండు విమర్శకులమాటలవలన కలుగబోదు అని డెయిలీ టెలిగ్రాఫు పత్రిక వ్రాయుచున్నది.

రష్యా యుద్ధస్థితి కొన్నివిషయములు

తాటస్థ్యచట్టసవరణ

అమెరికను నావలకు సంచార స్వాతంత్ర్యము

వాషింగటను, అక్టోబర్ 14:—

అమెరికా సం॥ రా॥ వర్తకనావలను సాయుధ మొనరించుసవరణ ప్రతినిధులసభలో అత్యధికసంఖ్యతో నెగ్గెను, అమెరికా సం॥ రా॥ నావలు యుద్ధము జరుగుచున్న ప్రదేశములకు పోవుటకు అడ్డుఉండకూడదను సవరణనుగూడ సెనేటుసభ నెగ్గించుననియు, ఆ సవరణనుగూడ ఆమోదించవలెనని ప్రతినిధులసభలో ప్రతిపాదన కొనితేబడుననియు తెలియుచున్నది.

విషవాయువు ఉపయోగించలేదు

జపాను ప్రకటన

టోకియో, అక్టోబరు 14:—

ఇచాంగు యుద్ధములో తాము విషవాయువు ఉపయోగించలేదనియా, ఇచాంగులో యుద్ధము చేయలేని చైనావారు పారిపోవుటకుగాను ఈ సాకు చెప్పిరనియు జపానువారు ప్రకటించుచున్నారు.

చంకింగు, అక్టోబర్ 14:—

విషవాయు ప్రయోగమునకు బలిగాకుండు నిమిత్తం తమసేనలను వెనుకకు తరలించినట్లు చైనావారి ప్రకటనలో కలదు.

చైనీయులు తిరుగుదాడులను గొప్ప యెత్తున ప్రారంభించిరని ఒక చైనీయపత్రిక వ్రాసెను.

ఆర్జెంటైనాతో వర్తకపు ఒడంబడిక

అమెరికా సంయుక్త రాష్ట్రము కుదుర్చుకొన్నది

వాషింగటను, అక్టోబరు 14:—

ఆర్జెంటైనాకు, అమెరికా సంయుక్త రాష్ట్రములకు వర్తకపు టొడంబడిక కుదిరినదని కార్డెలుహలుగారు ప్రకటించిరి. ఒడంబడిక యొక్క వివరముల నెరిగించలేదు.

తాయిలాండులో విదేశీయుల ప్రచారం

ప్రధాని విజ్ఞప్తి

బ్యాంకాక్, అక్టో 14:—

తాయిలాండులోని విదేశీయులు తమ యిష్టము వచ్చినట్లు ప్రచారము సాగించుటవల్ల తాయిలాండును అపాయస్థితికి తెచ్చుచున్నారు గనుక అట్టి ప్రచారము మానుకొనవలసినదని ఆ దేశపు ప్రధానియను విపులసంగ్రాంగారు ఒక విజ్ఞప్తి ప్రకటించిరి. అన్ని దేశములతోను స్నేహముగా నుండదలచు తాయిలాండు వైఖరి కీప్రచారము అడ్డు వచ్చుచున్నదనిరి.

రషియా ఓడుచో—

జపాను అమెరికాలకు యుద్ధము తప్పదు

2 వారములలో జపానునౌకాదళమును అమెరికా ధ్వంసముచేయగలదు

అమెరికా బలమునుగురించి సెనెటరు మారిసు ప్రకటన

వాషింగ్టను, అక్టోబర్ 14:—

అమెరికా సంయుక్తరాష్ట్ర సెనేటు సభ్యులను మారిస్ గారు పత్రికా విలేఖరులతో ఇట్లు చెప్పిరి:—

"రషియా-జర్మనీ యుద్ధములో రషియా ఓడిపోవుట తటస్థించునో జపాను అమెరికా సంయుక్త రాష్ట్రముల మధ్య యుద్ధము ప్రారంభమగును. రషియా ఓడిపోగానే జపానుకు ధైర్యము చిక్కి అమెరికాసంయుక్తరాష్ట్రముల నావలను ముంచుటకు ప్రయత్నించును. అమెరికా సంయుక్త రాష్ట్రము లూరకొనదు. తప్పక యుద్ధము ప్రకటించును. రెండువారములలో జపాను యుద్ధనావల నన్నిటిని ముంచివేయు శక్తి సామర్థ్యములు తమ యుద్ధనావలకు కలవని అమెరికాసంయుక్తరాష్ట్రముల నౌకాదళాధికారులు నాతో చెప్పిరి. ఒకరాత్రిలో జపానువంతటిని బాంబుమంటల కాహుతి చేయుటకు వీలున్నదని రి. జపానులో పయిన్యమును దింపవలసిన అవసరములేదు. అమెరికా సంయుక్త రాష్ట్రముల నౌకాదళము విమానదళము విజృంభించిన జపానును అణచివేయ గలుగును.

జపానును అమెరికా సంయుక్తరాష్ట్రములు జయించుచో జర్మనీకి ధైర్యము సడలును. రషియాను జయించినచో జర్మనీకి కలుగు ప్రఖ్యాతికన్న జపానును జయించుటవల్ల అమెరికా సంయుక్త రాష్ట్రములకు ఎక్కువ ప్రఖ్యాతి కలుగును. జపానుశక్తి క్షీణించనిచో దక్షిణ అమెరికా రాజ్యములతో తన వర్తనను వృద్ధిపరచుకొని అమెరికా సంయుక్త రాష్ట్రములు ఆ దేశములతో జరుపుచున్న వర్తకమును నాశనము చేయగలదు."

రష్యాపై జపాను దాడియత్నములు

సిడ్నీ, అక్టోబరు 14:—

సిడ్నీ డెయిలీ టెలిగ్రాఫ్ అను ఆస్ట్రేలియను పత్రిక యిట్లు వ్రాయుచున్నది:—

"రష్యా పశ్చిమ భాగములో జర్మనీపైచేయియైన తక్షణము రషియా తూర్పు భాగముపై దాడి చెయుటకు జపాను సిద్ధముగా నున్నదని వార్తలు వచ్చుచున్నవి. వైస్రాయి బ్రిటను డన్ ఈస్టుండీసు అమెరికా సంయుక్తరాష్ట్రములు కలిసి, చెదరించుచో తూర్పు రషియాపై చేయిపెట్టుటకు జపాను సాహసించగలదు."

"జర్మనీచే జయింపబడిన ఫ్రాన్సుపై వెనకనుండి దండెత్తిన ఇటలీవలె, జపాను రషియాయుద్ధమునందు ప్రవర్తించుటకు బ్రిటను మొదలగు ప్రజాస్వామిక దేశములు సంధి యవ్వవు." అని సిడ్నీమార్నింగు హెరాల్డు వ్రాసినది.

బ్రిటను-ఆస్ట్రేలియా సంప్రతింపులు

సిడ్నీ, అక్టోబరు 14:—

దూరప్రాచ్య బ్రిటిషు సర్వసేనానియగు సర్ రాబర్టుబ్రూక్ పోపాంగారు ఆస్ట్రేలియా సర్వసేనానితోను, ఆ దేశపుమంత్రులతోను బుధవారం సంప్రతింపనున్నారు. ఆ తరువాత న్యూజీలాండుకు పోగలరు.

అమెరికను సైనికనిపుణుని ప్రసంగము

వాషింగ్టను, అక్టోబరు 14:—

అమెరికా సంయుక్తరాష్ట్రముల నౌకాదళమునకు వెనుక సర్వాధిపతిగా నుండిన రియర్ అడ్మిరల్ యేస్సు స్టర్లింగుగారిట్లు పన్యాసించిరి:—

మా దేశపు నౌకాదళము యుద్ధములో దిగినట్లే యెంచవచ్చును. శత్రుయుద్ధనుయోధిని సంహరించుటకు సర్వసిద్ధముగానున్నవి. మరొక జర్మనుయుద్ధనావతో అమెరికను యుద్ధనావకు పోరుజరిగినచో రెండుదేశముల నౌకాదళముల మధ్యగొప్ప యుద్ధము తటస్థించునని చెప్పవచ్చును. ప్రపంచమును దిగ్భ్రమ చెందించు నుద్దేశ్యముతో గ్రొత్తరకపు జర్మను యుద్ధనావలను పిట్లను బయటపెట్టవచ్చును. ఇతర యుద్ధనావలకు ఈయుద్ధనావలకు మధ్య నిర్మాణములో చాలా తేడా యున్నది.

పశ్చిమ జర్మనీపై ఆర్. ఏ. ఎఫ్. దాడులు

డునెల్‌డ్రాప్, కొలోన్ బాంబు చేయబడెను

శత్రునావలమీద ఘాతములు

లండను, అక్టోబరు 14:—

నిన్నరాత్రి బ్రిటిషు ఆర్. ఏ. ఎఫ్. విమానాలు పశ్చిమజర్మనీ మీదికి వెళ్లి డునెల్‌డ్రాపు కొలోనులను మరికొన్ని లక్ష్యాలను బాంబు చేసినట్లు విమానమంత్రివర్గ ప్రకటన తెలుపుచున్నది.

కొన్ని బాంబర్లు జొలోను రేవును కూడా బాంబు చేసెను.

కోస్తారక్షణవిమానాలు డచ్చి ఫ్రెంచి కోస్తాలలో శత్రునావలమీద దెబ్బతీసెను. ఈ కార్యాలకు వెళ్లినవాటిలో 5 బాంబర్లు కనబడుటలేదు.

నార్వేతీరాన శత్రునావలపై ముట్టడి

లండన్, అక్టోబర్ 14:—

బోపోర్టు బ్రిటిషుకోస్తారక్షణ విమానాలు యీవారళ (మంగళవారం) మధ్యాహ్నం నార్వేకోస్తావద్ద శత్రునావలపై దెబ్బతీసెను. 2 నావలకు సూటిగా దెబ్బలు తగిలెను. మరొకనావయొక్క నావికులు నావనువదిలి పడవలు ఎక్కిరి. మబ్బుగానుండినందున ఆ నావ యేమైనదో తెలియలేదని విమానమంత్రివర్గ ప్రకటన తెలుపుచున్నది.

ఉత్తర ఫ్రాన్సుమీదను చానెలుమీదను బ్రిటిషువిమానాలు యీవారళ గావించిన దాడులలో నొకగూడ్సుబండిని పోరాట విమానం మరఫిరంగులతో కాల్చెను. శత్రుపహరానావమీదకూడా దెబ్బ తీయబడెను. శత్రుహింకెలువిమానం సముద్రంలో కూల్చబడెను. బ్రిటిషువిమానాలన్ని సురక్షితంగా తిరిగివచ్చెను.

బ్రిటనువై నాజీవిమానాల దాడులు

గతమాసమందు జననష్టం లెక్కలు

లండన్, అక్టోబరు 14:—

బ్రిటనులో నాజీ విమానదాడుల ఫలితంగా గతమాసమున సివిలియను హతశేషుల సంఖ్య మొత్తం 486 మనిపోయినవారు (కనపడకుండా చనిపోయినట్లు ఎంచబడినవారు కలిసి) 87 మంది పురుషులు 73 స్త్రీలు 45 మంది 16 యేండ్లకు తక్కువబడిన పిల్లలు. 12 మంది యితరరకాలవారు.

గాయపడి ఆసుపత్రులలో చికిత్సపొందుచున్నవారి సంఖ్య. 269.

జపాను ప్రతినిధివర్గము

తాయిలాండుకు పోవుటలేదు

టోకియో, అక్టోబరు 14:—

తాయిలాండు పరిస్థితులను పరిశీలించుటకై ఒక ప్రతినిధివర్గమును పంపుటకు జపాను మంత్రిసభ తీర్మానించెను. ప్రతినిధులసభ ఆతీర్మానమును రద్దుపరచెను.

టొబ్రూకులో పోలిషు సేనల చర్యలు

శత్రువుతో సాహసపోరాటం

కైరో, అక్టోబరు 14:—

టొబ్రూకులో మళ్లీ పోలిషు సైన్యం చురుకుగా శత్రువుకు ఘాతములు కలుగజేసినట్లు మధ్యప్రాచ్యప్రకటన యీవారళ తెలుపుచున్నది.

అక్టో 12, 13 రాత్రి పోలిషు పహరా సైన్యం టొబ్రూకు తూర్పుగా బలమైన ఒక శత్రుస్థావరంమీదికి దాడిగావించి గొప్పసాహసంతో శత్రువుకు చాలానష్టం కలుగజేసెను. 20 శత్రుసైనికులు చంపబడిరి. పోలిషుసైనికులలో 4 మందిమాత్రమే నష్టమయిరి.

నిన్నటిరోజున గాలిదుమారంవల్ల పోరాటంతరువాత ఎక్కువగా జరుగలేదు. పరిహద్దులో మనఫిరంగులు శత్రుస్థావరాలకు జయప్రదంగా ఘాతములు కలిగించెను.

జపానువారిని అవమాన పరచలేదు

సింగపూరు, అక్టోబరు 14:—

సింగపూరు నుండి జపానుకు వెళలిపోవు జపానువారిని బ్రిటిషు వారవమాన పరచిరను ఆరోపణ సత్యేతరమని జపానువారాయబారి ప్రకటించెను.

వ్యాజమావద్ద తీవ్రయుద్ధం

లండను, అక్టోబరు 14:—

వ్యాజమా చుట్టును యుద్ధం ప్రమాదకరంగా ఉన్నది. సాయంకాలం జర్మనుల మీదకు ఒక్కొక్క రష్యను సేన వచ్చి సాయంకాలం అయ్యేసరికి జర్మనులను తరిమివేయుచున్నది. "కే" అను ప్రదేశమునుండి జర్మనులు తరిమివేయబడెను. "ఇ" అను ప్రదేశంవద్దకూడా తీవ్రపోరాటం జరిగిన విమ్మట్ట దానిని రష్యనులు ఆక్రమించెను.

గోల్డెన్

మంచిగంధము

దివ్యమైన టాయిలెట్ సబ్బు

శ్రేష్ఠమయిన తెల్ల మంచి గంధపుపూవెతోను ప్రత్యేక ద్రవ్యములతోను క్రొత్తవిధముగా తయారుచేయబడినది.

అద్వితీయమైన ఆకారము, వాసనగల సరిక్రొత్త సబ్బు.

బెంగాల్ కెమికల్ వారి ప్రాడక్టు

మద్రాసు ఏజంట్లు:—యస్. దేశాయిగౌండర్ అండ్ కంపెనీ, 41, బందర్ వీధి.

అఖండ ఆదరణము—పూజ అమ్మకము—ఒక్కొక్కటి రూ. 5/8

పైన నిలోత్పలములో ప్రతి గడియారము రూ. 5-8-0. 4 లాంటివి 10 సంవత్సరముల గ్యారంటీగల రోల్డుగోల్డు క్లోజిడ్ గడియారము రూ. 7-0-0. పోస్టేజి ప్యాకింగు రు. 0-10-0. ఒకసారికే 2 గడియారములైన పోస్టేజి ఉచితము. 6 గడియారములు ఒక గడియారం ఉచితము. ఆర్డరుచేయు గడియారపు నెంబరును వ్రాయుము. నష్టదిరో ఒక్కవారంలోపున డబ్బువాపసు యివ్వబడును. ప్రతిగడియారములోను ఒక చేతి సూదులు, ఒక నోట్ల క్లోజిడ్ ఉంగరము, ఒకజంట బ్యాడిన గ్లోబు ఉచితంగా బంపబడును. Calcutta Clock Co. (866) P.B. No. 12208 Calcutta.

ప్రకటన

"యూనియన్ లైఫ్"

అభివృద్ధి

- మూలధనము చందావేసినది చెల్లించినది — రు. 4,70,000 వైగా, రు. 2,40,000 ,,
- వ్యాపారము — మొదటి 12 నెలల లోపుగా సంపాదించిన వ్యాపారము రు. 25,000
- ప్రీమియం — రు. 1,10,000 వైగా

నిజముగా జీవిత భీమా లో గొప్ప విషయము

ది యూనియన్ లైఫ్ అస్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్. బొంబాయి.

- ఫోర్టు,

మద్రాసు రాష్ట్రములో మంచి సరితులపై ఏజన్సీలకు, ఆర్గనైజరు పదవులకు దరఖాస్తులు కావలెను.

ప్రజావిశ్వాసము వల్ల ఏర్పడినదే 'ఓరియంటల్'

భారతదేశపు అస్యూరెన్సు కంపెనీలలో ప్రముఖమైనది

31-12-40 తేదీన అమలులోనున్న పాలసీలు రు. 83 కోట్లుపైగా
,, నిధులు ... ... రు. 27½ కోట్లుపైగా
,, వార్షిక ఆదాయం ... రు. 4¾ కోట్లుపైగా

అత్యంత ఆకర్షణీయమైన మా అస్యూరెన్సు విధానాలను తెలిపే మా ప్రణాళికల ప్రాస్పెక్టస్ కోసం వ్రాయండి:-బ్రాంచి సెక్రటరీ.

గవర్నమెంట్ సెక్యూరిటీ లైఫ్ అస్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

ఓరియంటల్

ముఖ్యకార్యాలయం [లోగో] విశాఖపట్నం.

ప్రధాన కార్యాలయం: బొంబాయి. ఇండియాలో స్థాపించినది: 1874.

అమెరికాలో భారతదేశ ప్రచారము

కాంగ్రెసు బలమును చాటవలసిన ఆవశ్యకత

శ్రీమతి కమలాదేవి ప్రసంగం

చెన్నపురి, అక్టోబరు 15:—

శ్రీమతి కమలాదేవి చట్టోపాధ్యాయి గారు నిన్న సాయంత్రం గోఖలేహాలులో తమ పాశ్చాత్య దేశయాత్రానుభవములపై ప్రసంగించుచు ఇట్లు చెప్పిరి:—

హస్తధ్వనులు చెలరేగుచుండ శ్రీమతి కమలాదేవి ప్రసంగించుచు అమెరికాలో సామాన్యవ్యక్తికి భారతదేశము నేది ఉన్నదా లేదా అనునది తెలియదనిరి. అమెరికాలో భారతదేశమునకు అంతగ వ్యాపారము లేకపోవుటయే ఇందుకు కారణము. రాజకీయము లందు ఆసక్తి ఉన్నవారైనను భారతదేశ సమస్యనుగూర్చి వారికి తెలియదు అతిస్వల్పము. అదియైననూ మన అభివృద్ధికి నిరోధకమైనదా మా చారమే. 1930 సంవత్సరము స్వాతంత్ర్య పోరాటము పిదప అమెరికనులు భారతదేశ స్వాతంత్ర్య పోరాటమును కొంత ఆసక్తి గమనించుచున్నారు. కాంగ్రెసుకు అనిన, వారికి ప్రశంసమెండు. అందు కీర్తుకేలు సభ్యులున్నారని తెలియగ గాంధీజీయే కాంగ్రెసు, కాంగ్రెసే గాంధీజీ అని వారి నమ్మకము. వారినుక ప్రజలలబడియున్నారని నూడా వారికి తెలియదనవచ్చును.

అమెరికా - సంగ్రామము

ఈ సంగ్రామము ప్రారంభమైన నాటినుండి అమెరికాలో భారత మస్యగూర్చి మరిత్రద్ధ వహింపబడుచున్నది. అమెరికాలో మెజారిటీ ప్రజలు తమ దేశము యుద్ధములో దిగుటకు యిచ్ఛగించుటలేదు. యుద్ధములో చేరుటకు అనుకూలముగ పత్రికలు, రేడియోలు, వాటికములు, హెచ్చుగ ఉపయోగించబడుచున్నవి. నాజీలతో పోరుచున్న ఎవరికైనగాని వారు ఆర్థికసహాయము నివ్వవలచుచున్నారు. ఆర్థికముగ జర్మనీకి అమెరికా పోటాపోటీగానున్నది. అందుకు జర్మనీకి పనిగట్టుటకు ఇంగ్లండుకు సహాయము చేయుట ఒకమార్గమని వారినిశ్చయము కొంతమంది విప్లవము జరుగునను భయమున జర్మనీతో సంధి కొనుటకు ఉబలాటపడుచున్నారు. ఈ గోలలో ఇండియా మాట వారి కేమిపట్టింది? అమెరికా యుద్ధములో పాలుగొనదను వారికి ఇండియా విషయము కొంతవరకు తెలియుననవచ్చును. యుద్ధములో సామ్రాజ్య దేశములన్నియు ఒక్కటిగా నున్నవని ఎత్తిచూపగ చెప్పవచ్చెను. ఆంగ్లములో గాంధీజినిగూర్చి ఆయన చెప్పినమాటలలో మేమతలపడవలసి వచ్చెను సభ్యులందరు భారతదేశమునాట ఏమని, వారికి స్వాతంత్ర్యమేల ఈయరాదనియు అడిగిరి.

భారతదేశ ప్రచారము

ఇంకొకసభలో పెర్కిన్సు అనునాయన, భారతదేశములో పనిచేసిన సివిల్ సర్వెంటుగ మాట్లాడుచుండెను గాని, ఆయన బర్మాలో పనిచేసితిననియు, భారతదేశమునందు కాదనియు, తమనుచూచి నాలుక త్రిప్పుకొనెననిరి. కమలాదేవికి ప్యాస్‌పోర్టులు అంతి తేలికగ లభించెడివికావు అయినను అమెరికాలో ఆమె 60 రోజులపైగా నేయుండెను. షఫ్‌పూపర్ మొదలైనవారు ఆమె ప్రచారము ఎడ కంటగదృష్టియే కలిగియుండిరి. లోథియన ప్రభువు అమెరికాలో ప్రచారంజక డైననూ కొన్నిచోట్ల మప్పాట్టకగులు తప్పలేదు. హాలీఫాక్సు ప్రభువును 'హాలీఫాక్సు' అని పిలిచెడివారు. న్యూనిస్ వ్యాక్టలో ఇతని చెయి గూడా ఉన్నదని ఇతనియెడగూడా ద్వేషముగలదు. ఆయన పైప్రాయిగ ఉండగ 50 వేల మందినో 70 వేల మందినో భారతీయులను కారాగారములం దుంచెనని వారికి బాగుగ తెలియును. అమెరికాను పత్రికలు అతని విమర్శించుచుండినను బ్రిటిషు పత్రికలు అతనిని వెనకవేసుకొని వచ్చెడివి.

న్యూయార్కులో ఒక స్పెషల్ ఆఫీసరు ఉన్నాడు. భారతదేశమునుగూర్చి వారికిగల అభిప్రాయమును తమ దేశమునకు తెలుపుటయే ఆయనపని. అమెరికాలో భారతదేశమునకై ప్రత్యేకం ఒక మనిషిని ఉంచవలసిన అవసరము వారు గుర్తించిరి. సర్ వాల్టర్ విట్రిక్, కల్నల్ జడ్జి వుడ్ వంటి ప్రఖ్యాత ప్రచారకులను నియమించినను వారిపథకము పారలేదు. చివరకు భారతీయుడైన సూన్ గారిని నియమించగ అమెరికాలో ప్రజలు అనుభవించుచున్న స్వాతంత్ర్యమునకు పంచమాత్రము భారతీయుల స్వాతంత్ర్యము తీసిపోలేదనుట సంభవించెను. వీరి అందిరిని ఈయన మించినవాడయ్యెను. తరువాత ఒక రిపోర్టుగను అమెరికాకు బ్రిటిషువారు సంపగా, ప్రఖ్యాత భారతీయ నాయకుని ఆగమనము అని పత్రికలు హడావిడిచేసెను. అతను కాంగ్రెసువారి వాణిని చెప్పక తప్పలేదు అతడు దక్షిణపక్షనాయకుడు. అతను వచ్చుటకు భారతదేశమున గుతులు, దక్షిణ పక్షీయులున్నవని వారికి తెలియదు. చిరువారి ఆయన విషయ మేమూరు తో తమకు తెలియదనిరి. ఇటుల భారతీయులకొందరను బ్రిటిషువారు పంపుచున్నారు

భారత నాయకుల ప్రశంస

నెహ్రూ ఆత్మకథ ప్రచురణనాటినుండి అమెరికాలో మెచ్చు ఆదరమునకు పాత్రుడయ్యెను. వారిని అరెస్టు ఎందుకు చేసిరని అడుట ప్రశ్నలు బయలుదేరెను. జైలులో వారిని చాలా మర్యాదగా చూచుచున్నారనియు, సెనుకటికన్న ఉత్కృష్టములు వారు వ్రాయగలరనియు ఆమె చెప్పిరి. ఇతర దేశములలో పోల్చి చూచుకొనినమనము గర్వపడదగిన అంశము లెన్నియో కలవు. పరిపాలనాంశ దేశముల పతనమునాకి నైతిక పర్తన పతనమును చాటుచున్నది. వారికి ఆయుధములుండగ మనకు మనోనిశ్చయమే ఆయుధము. మనకు విశాల దృక్పథమున్నది గాని వారిచూపులు యజూరపు పొలిమేరలు దాటుటలేదు. కెనడాలో భారతదేశమును గూర్చి తెలుసుకొనవలెనను కుతూహలమేలేదు. మనము అధికులమనియు, అంతకలహములతో పోరుచున్నామనియు వారి గురక్షిప్రాయము. భారతజాతీయసభి అంతటి బలవదేశస్థ ప్రపంచమునందచ్చటమలేనని ప్రంచ మనకు మనము చాటవలసియున్నది. మన బలమును మనము గుర్తించుటలేదు చైనీయుల పోరాటమును ప్రస్తుతించిరి. మనము భగ్నహృదయులము కాలేదు. మన మంచి రోజులు చూచుకొని, ప్రపంచ అభివృద్ధికి, స్వాతంత్ర్యమునకు యథోచిత విధిని సరిపర్చవలెను.

అభివాదనములతో సభ ముగిసెను.

మురికివాడేములకు శుభ్రపరుచ గోరుట

కార్పొరేషను వార్షికనివేదిక వైచర్చ

మదరాసు, అక్టోబరు 15:—

మదరాసు కార్పొరేషను 1940-41 సం. పరిపాలక నివేదిక ఆరోగ్యశాఖ నివేదికలపై నిన్న కార్పొరేషను సాధారణ సమావేశమందు చర్చింపబడెను. మేయరు జానకిరామిరెడ్డిగారు అధ్యక్షత వహించిరి.

ఎస్. వి. నారాయణయ్యరుగారు చర్చ ప్రారంభించుచు సత్యమూర్తిగారు మేయరుగ నుండి పూరడి స్కీము ప్రారంభించినందుకు ప్రశంసించి, నగరంలో మురికివాడేములు బాగుచేయుటకును, వాననీరు మురికి నీరుపోయేడ్రయిన్ కట్టి స్కీము, మరుగుదొడ్లు పరిశుభ్రపరుచు ఏర్పాటులను ఎక్కువ చేయాలని కోరిరి.

అజీజు మహమ్మదు గౌజుగారు, పన్నులు బాగా వసూలయినందుకు కార్పొరేషను ఉద్యోగులను అభినందించి మురికివాడేముల అభివృద్ధికి స్కీము తయారుచేయవలెననియు అద్దెయిండ్లు కట్టుటగూడ త్వరగ చేయవలెననియు, భిక్షుకసమస్య కార్పొరేషనువారు త్వరగ పరిష్కరించవలెననియు కోరిరి.

పన్నులవసూళ్లు బాగానే యున్నాయి గాని కోర్టు పరిగా నుంచలేదనియు, దీపాలు వేయించుట, మురికి నీటి కాల్వలు శుభ్రచుట జరగలేదనియు, ఆస్తిపన్ను పక్షపాత వసూలయి, యితరపన్నులు తక్కువగ వసూలయి పోవుచున్నవనియు ఎ. ఆర్. వి. ఆచారిగారు తెలిపిరి.

పేదవారికి ఆస్తిపన్ను ఉండరాదనియు, కాపాతనుబట్టి పన్నులు విధించాలనియు డి. వ్వపతిచెట్టిగారు రనిరి.

డి. కె. కన్నప్పరుగారు బడిపిల్లలకు మధ్యాహ్నం భోజనంపెట్టే యేర్పాటులు కార్పొరేషనువారు చేయాలనిరి.

కార్పొరేషనువారు లాభాలకొరకు పెట్టుబడిపెట్టే పనులేవీ యికముందు చేయరాదనియు, ప్రజలు యింకను ఎక్కువపన్నులు భరించలేరనియు, కార్పొరేషనువారి విద్యాధికారి సంతృప్తికరంగా లేదనియు అబ్దులఖాదరుగారు తెలిపిరి.

ఎస్. రాజగోపాలనుగారు, కార్పొరేషనులో వివిధశాఖలు సహకారంతో పనిచేయుచుండలేదనియు, ఒకశాఖ చేసేపనికి యింకో శాఖ చేసేపనికి ఛేదేపడుచున్నదనియు, కార్యవ్యవహారగ్రంథవారు శ్రద్ధతో పనిచేయలేదనియు, నగరంలో అనుమతిలేని యిండ్లు కట్టుట ఎక్కువగనున్నాయనియు కమిషనరుగారు నిరోధించాలనియు, బెటరు మెంటు లోన్సు (అభివృద్ధిపన్ను) వసూలు చేయాలనియు, తెలిపిరి.

మురికివాడేముల అభివృద్ధికై కార్పొరేషనువారు చేసేకృషికి ప్రభుత్వంవారు పైకము వ్యక్తులనుండి తోడ్పడవలెనని ఎస్. శివరాజుగారనిరి.

నగరవాసులు తమ బాధ్యతలను గుర్తెరుగనిది అధికారులు ఎంత పని చేసినా లాభంలేదని తియబాల్డుగారనిరి. పాతికొండ్లక్రిందటి కన్న యిపుడు నగరం బాగా అభివృద్ధి చెందినది. ఇకో రూ 50 లక్షలు ఖర్చుచేస్తే నీటివసతి పూర్తిగ సంతృప్తికర మగును. ఇపుడు యుద్ధ సమయము నకపని చేయలేకుండినచో, అంతాసిద్ధంగాచేసి గుంచుకో వచ్చుననియు తెలిపిరి. కొత్త యిండ్లుకట్టుకొనేవారికి లైసెన్సు యివ్వడం ఆలస్యమగుచున్నదనిరి.

ఎస్. రాధాకృష్ణపిళ్లై, డా॥ పి. మార్కాండేయపిళ్లైగార్లుపన్యసించిన పిమ్మట చర్చ నేటికి బాయిదా వేయబడెను.

కార్పొరేషను కరవు అలవెన్సు

లారీపనివారికి నెలకు రూ 2

మదరాసు, అక్టోబరు 15:—

మదరాసు కార్పొరేషను ప్రత్యేక సమావేశం నిన్న సాయంకాలం జానకిరామిరెడ్డి మేయరుగారి అధ్యక్షతను జరిగినపుడు మోటారు లారీ కూలీలకు, డ్రైవరులకి ఏప్రిలు 1 తేదీ నుండి కరవు అలవెన్సు నెలకు రు 2 చొ॥ యిచ్చుటకు తీర్మానించబడెను. ఈ విషయం చర్చించవలెనని 12 గురు సభ్యులు కోరుటచే యీ సభ జరుపబడెను.

బి. జగన్నాథదాసుగారు తీర్మానమును ప్రతిపాదించుచు, యీ తీర్మానం అంగీకరింపబడినచో 92 మంది పనివారు లాభం పొందుదురనియు, వీరు గత ఏప్రిలు 1 వ తేదీవరకు యీ అలవెన్సు పుచ్చుకుంటునే యుండిరనియు, ఏవో పొరబాటువల్ల బడ్జెటులో చేర్చబడనందున అప్పటినుండి నిలిచిపోయిందనియు తెలిపిరి. అందుచే తిరిగి యిప్పించుట న్యాయ మనిరి.

ఆల్వర్తు జేసుదాసుగారు తీర్మానాన్ని బలపరుస్తూ, యీ అలవెన్సు అన్నిశాఖలలో తక్కువజీతాలవారికి యిప్పించాలని తెలిపిరి.

అన్ని శాఖలలో ఆర్థికలభము లందరికి కరవు అలవెన్సు యిప్పించవలెనని జి. శేషయ్యచెట్టిగారు సవరణ ప్రతిపాదించిరి. ఈ సవరణకు ప్రోత్సాహమిచ్చి ప్రోత్సహించబడెను.

కార్పొరేషనువారు యీ తీర్మానంవలన ఎందరికి ఏ విధంగా లాభించునో జాబితా వేయించవలసిందని డి. ఎం. కన్నప్పరుగారనిరి.

కమిషనరుగారు బదులు చెప్పుచు, తీర్మానం అంగీకరించినచో సాలీనా రూ 2000 ఖర్చు అధికమగుననియు, ఇతరశాఖలకు అలవెన్సు యిచ్చుటగూర్చి విద్యాశాఖకు ప్రభుత్వవారు గ్రాంటు ఇస్తున్నారు. కనుక వారి అనుమతిలేనిది అలవెన్సు యివ్వలేరనియు చెప్పిరి. ఈఖర్చులన్నింటికి తగినరాబడి యుండాలని ప్రభుత్వవారు అంటారనియు విద్యాశాఖకు యింకో రూ 95,000 సభవారు త్వరలో ఆమోదించవలసి యుండగనియు, కార్పొరేషనుకు కార్మికులయెడ సానుభూతి లేకపోలేదనియు తెలిపిరి.

బి. జగన్నాథదాసుగారి తీర్మానము అంగీకరించబడినిమ్మట సభ ముగిసెను.

ఆంధ్రమహాసభ ప్రతినిధులసంఖ్యనిర్ణయం

శ్రీసుబ్బరావుగారి ప్రకటన వ్యక్తిపరమైనది

పేలకొలది ప్రతినిధులు వచ్చుటకు అవకాశ ముండవలెను

[మల్లెల శ్రీరామమూర్తి]

తెనాలి, అక్టోబరు 13:—

ఆంధ్ర మహాసభ ఆర్గనైజింగు కార్యదర్శి మల్లెల శ్రీరామమూర్తి గారిట్లు వ్రాయుచున్నారు:—

వచ్చేనవంబరులో విశాఖపురిలో జరుగనున్న 22 వ ఆంధ్రమహాసభా ప్రతినిధుల సంఖ్యానిర్ణయముచేయుచూ శ్రీసుబ్బారావుగారు వ్రాసినది చూచినాను. దానినిబట్టి ఆహ్వాన సంఘమువారి 10-10-41 ఆంధ్రపత్రికలో గల ప్రకటన చదివినాను. ఆ ప్రతినిధుల సంఖ్యానిర్ణయప్రకటన శ్రీసుబ్బారావుగారు వ్యక్తిపరముగా చేసినది గాని సంఘమున తీర్మానించిచేసినదికాదు. ఇంతవరకు ఆంధ్ర మహాసభలకు ప్రతినిధులసంఖ్య నిర్ణయించుటలేదు. వయస్సు వచ్చిన ప్రతి ఆంధ్రుడును స్త్రీపురుషభేదములేక ఆహ్వాన సంఘమువారు నిర్ణయించిన రుసుము చెల్లించినగా రందరును ప్రతినిధులగనే యోచింపబడుట జరుగుచున్నది. ఈ విషయమై నియమావళిలేని కారణమున ప్రతినిధుల సంఖ్యా నిర్ణయమును గూర్చి యెట్టి నిర్ణయములు యెవ్వరు వ్యక్తిపరముగా చేయలేరు. ఇకోట్లు ఆంధ్రప్రజలకు సంబంధించిన ఆంధ్రమహాసభా ప్రతినిధుల సంఖ్య వేలమీద నుండవలసినదే గాని వందలమీద కాదు. కనీసము కొన్ని వేల ప్రజకొక ప్రతినిధివంతున ప్రతినిధుల నిర్ణయము జరగాలి వేలప్రతినిధులు ఆంధ్ర మహాసభలో పాల్గొనునట్లు చేయుటావశ్యకము గాన శ్రీ సుబ్బారావుగారు సూచించిన ప్రతినిధుల సంఖ్య తృప్తికరమైనదిగారు. ఆహ్వానసంఘమునా రంతకంటె ప్రతినిధుల సంఖ్య మించకూడదని ప్రకటించినారు. అది సమంజసముకాదు. ఈ సభవరస (అనగా నిబంధనావళి చేయువరకు) ప్రతినిధుల సంఖ్యా నిర్ణయము తేలకుండ ఏ జిల్లానుంచి ఎంతమంది ప్రతినిధులు వచ్చెదరో ఆ సంఖ్యవారికి పేర్లు ఆహ్వానసంఘమువారికి నవంబరు 5 వ తేదీలోగా పంపుమని కోరదగును. ఆంధ్ర మహాసభలో లిఖితజాబితాలో వేల ప్రతినిధులు నన్నట్లు తెలియుచున్నది.

937 క్రిస్టోబరులో కెనడాలో జరిగిన ఆంధ్ర మహాసభకు దాదాపు 200 పైగా ప్రతినిధుల చీట్లు ఖర్చుపడినట్లు జ్ఞాపకము. ఆంధ్ర మహాసభను విశాఖపట్నము చేసే ఎల్లకాలాలలోనట్లు చేయుట ముఖ్యము గాన ఆహ్వానసంఘమువారీ విషయము గమనించి ప్రతినిధులసంఖ్యా విషయమై పునః ప్రయత్నము చేయుట ముఖ్యము. ఆంధ్రరాష్ట్రోద్యోగవేళకు పనులతో చేయవలసిన గానివేరుకాదు.

దారుణమగు స్త్రీహత్య

చెవులు చెయ్యి నరకబడుట

నెల్లూరు సమీపమున ఘోర సంఘటనము

నెల్లూరు, అక్టోబరు 14:—

అడ్డెకోటమ్మ అను స్త్రీ దాయెసుంటనుండి పద్మనాభ స్వామివారికు మైరు నాటుటకు వెళ్లెననియు, చెవులు, చెయ్యి, కొప్పు నరకబడి ఆమె మృతశరీరము ఒక పొలములో దొరకినదనియు వార్త వచ్చినది. పోలీసువారీ విషయమై దర్యాప్తు చేయుచున్నారు. (స్వ. వి.)

కీ॥ శే॥ అప్పనపీరభద్రరావుగారు

రాజమహేంద్రవరము, అక్టోబరు 14:—

రాజమహేంద్రవరము పట్టణ ప్రముఖులలో నొకరగు శ్రీలక్ష్మీనరసింహరావుగారు నిన్నరాత్రి కన్నుమూసిరి. వారు పూర్వులలోనున్న వాణిజ్యగృహమున కడుపునొప్పి బాధనట్ట చనిపోయిరని తెల్పుట కెంతయు విచారించుచున్నాను.

కీర్తిదివగలో నున్న పంచవత్సరము రాజమహేంద్రి ఎలక్ట్రిక్సు కార్పొరేషనుకు ఉపాధ్యక్షులుగా నుండి. (స్వ. వి.)

మీ వెంట్రుకలను సొగసుగా నుంచుటకు-

అత్యుత్తమమైన

వజ్రములకు

నవనాగరక ఆభరణములకు నమ్మకమైన స్థలము.

'బావలాల్'

"రామకోటి" బిల్డింగ్ రత్నా బజారు

పార్కుటౌన్, మదరాసు.

మా సాపు ఆదివారములలో మధ్యాహ్నము 1 గంటవరకు తెరచియుండును.

ఆరోగ్యమైన బిడ్డ

ఆరోగ్యమైన బిడ్డకు ప్రేగులు శుభ్రముగా నుండవలెను. సక్రమవిరేచనమునకు అనుదినము బాబావాటర్ వాడుడు.

Ba Ba Water

బిడ్డలకు సంజీవి

అన్నిచోట్ల అమ్మబడును.

ది బాబా వాటర్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ హైదరాబాదు, దక్కన్.



త్రాగి ఆనందింపుడు

టోష్ టీ

ఇండియాలో శ్రేష్ఠమైన టీ

ఎ. టోష్ అండ్ సన్సు,

కలకత్తా అండ్ రంగూన్.

మోతీలాలు నెహ్రూ మెమోరియల్ క్లబ్

కపిశ్వేశ్వరపురం (Via వుయ్యూరు) కృష్ణాజిల్లా

చెడుగుడు పోటీ పందెములు

ప్రారంభము 5—11—1941

ఈ పందెములు పుథియ గోదావరి కృష్ణా గుంటూరు జిల్లాలకు యేర్పాటు చేయబడినవి. పోటీ చేయువారు 25-10-41-వ తేదీలోగా అప్లికేషనులుపై అడ్రెసుకు పంపవలెను. 30-10-41 న నడ్రాపేయబడును. ప్రతినిధులను పంపండి.

ఫైనల్సులో గెలుపొందినవారికి ఇండి వుయ్యుయల్ కప్పున్నూ రన్నర్సుకు ప్రత్యేక కప్పులున్నూ బాగుగ ఆడినవారికి సాంపియల్ కప్పున్నూ ఇవ్వబడును. ఇందు వరుసగా మూడు సంవత్సరములు గెల్చినవారికి షుమారు 40 రూపాయల ఖరీదుగల ప్రత్యేక కప్పు యివ్వబడును. (బోర్డింగు లాడ్జింగు సహా) ప్రవేశరుసుము రు. 5-0-0, ప్రొటెస్టు ఫీజు రు. 2-0-0, విజేతలకు భోజనము పూటకు రు 0-8-0 వసతి ఉచితము.

ఈ పందెములు ఆగ్రహుల ఆట నిపుణతను దేశమంతట వ్యాపింపజేయుటకుగాను ఏర్పాటు చేయబడినవి. పై జిల్లాలలోని టీములన్నియు లిఖిత పూర్వకముగా ప్రోత్సహింపప్రార్థన. బస్సు రూల్సు ప్రకారము ఆట జరుగును. కమిటీవే తుది నిర్ణయము.

కపిశ్వేశ్వరపురం, బందరు—కెజవాడ రోడ్డులో తాడంకికి 2 మైళ్లుదూరము. బండ్లు, బస్సులు కలవు.

మండ్వ వెంకట సుబ్బయ్య,

వైస్ ప్రెసిడెంటు 14-10-41.

"అబలా-కల్పమ్" స్త్రీలవ్యాధులకు అత్యుత్తమమైన ఔషధము

ఎటువంటి దీర్ఘమయిన ముట్టుపట్టును: కుసుమవ్యాధులను నివారిస్తుంది. ముట్టుకుట్టు నొప్పులకు, గుహ్యాంగములో అప్పుడప్పుడు వచ్చేనొప్పులకు, నడుములో నొప్పులకు, తలచిమ్ములకు, ఇంకా స్త్రీలు బయటవున్నప్పుడు కలిగే అన్నివ్యాధులకున్నూ దివ్యౌషధము. గర్భస్రావములు కలగకుండా చేస్తుంది. కుసుమవ్యాధిని, నిస్సత్తువనూ, అతిగా బయటఉండడాన్నీ, నీల్లాసిన తరువాత వచ్చే దౌర్బల్యాన్ని పోగొడుతుంది. వెల:—12 ఔన్సుల సీసా రు. 2—8—0.

జెనరల్ ఏజంటు: పుల్లపంత్ రామచంద్రయ్యగారు, జమ్మనుబీదు వీధి.

మద్రాసు ఆయుర్వేదిక్ ఫార్మసీ, లిమిటెడ్. పో. బా. 151, యెగ్మోర్ప్లేస్, మద్రాసు.

లండను మార్కెట్టు

(రూ. స్పె. కేబిల్)

లండను, అక్టోబరు 14:—

స్టాక్ ఎక్స్ఛేంజిలో ధరలు యీవారాళ్ళ బాగాయుండి వ్యాపారం ప్రోత్సాహకరముగా జరిగెను. గిల్టుఎడ్జీలు, రైలుషేర్లు పెరిగెను. పారిశ్రామిక వాటాలు నూరె వాటాల వెలలు కూడా కొంత హెచ్చెను. విదేశ బాండ్లకు గిరాకి లేకుండెను. వాల్ స్ట్రీటు వ్యాపారం మందంగా నుండెను.

విదేశ ధరలు

(రూటరు ప్రత్యేకపద్విన్)

లండను వెండి బంగారు

లండను, అక్టోబరు 14:—

	కడపటి ధర	నేటిధర
వెండి హాజరు	23-1/2	23 1/2
వాయిదా	23 7/16	23 7/16
బౌన్సుబాన్ బంగారు పా.	8-8-0	8-8-0

లండను స్టాక్ మారకము

లండను, అక్టోబరు 14:—

	కడపటిధర	నేటిధర
రూపాయిపత్రములు 3½%	పా 69½	69½
కాన్సోల్సు 2½%	82⅛	82 3/16
కన్వర్షనులోను 3½%	105-7/8	105-15/16
యుద్ధపత్రములు 3½	105-13/16	106/-
ఫుడింగులోన్ 4%	114-1/8	114-1/4
విక్టరీబాండ్లు 4%	పా 113½	113¼
చార్టర్డుబ్యాం॥ ఐ & సి.	9-7/16	9-1/2
ఈస్టరను బ్యాంకు	పా 5/-	5/-
హాంగ్ కాంగ్ స్యాంగ్ బ్యాంకు	81½	81½
నేషనల్ బ్యాంకుఆఫ్ ఇండియా	85/-	85½

న్యూయార్కు దూది

న్యూయార్కు, అక్టోబరు 14:—

	శనివారము క్లోజింగు	మంగళవారము క్లోజింగు
అక్టోబరు	16.67/16.67	16.71/16.73
డిసెంబరు	16 85/16.85	16 90.16.90
జనవరి 1942	16.88/16.88	16 93/16 93
మార్చి	17.11/17.13	17.18/17.22
మే	17.28/17.29	17.35/17.38
జూలై	17.37/17.39	17.44/17.44
మధ్యరకము హాజరు	17.50	17.59
December (Highest)	16 98 at 13.25	
,, (Lowest)	16.75 at 10.17	

న్యూయార్కు మారకం

న్యూయార్కు, అక్టోబరు 14:—

	వెనుకటి ముగింపు	నేటి ముగింపు
టి. టి. న్యూయార్కు	4.03¾	4.03¾

కలకత్తా మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

కలకత్తా, అక్టోబరు 14:—

మార్కెటులో యీవారాళ ఎక్కువ విశేషమేమీ లేదు. ధరలు చాలా వరకు మందంగానే యుండెను. జాగ్లు దూది వారమరలు తేయాకులకు కొద్దిపాటి గిరాకి యుండెను. పంజనీరింగు వాటాలందు మార్పు లేకుండెను. సర్కారు మెంటు సెక్యూరిటీలు స్థిరంగానే యుండెను.

వేరుసెనగలు

చెన్నపురి, అక్టోబరు 15:—

(5.31 పా॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)

మెషిడ్ పప్పు ఆఫీసుధరకం	28-12-0	29-8-0
స్థానిక రకం		
కేకునగనూసె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి) వెల కిష్కుధరకం	64/8	
ఎన్ పెల్లర్	65-0-0	66-0-0
టెంకాయనూనె కాండి కొబ్బరాంగ్ 500 పౌ గలది వెల కొలాంబో	74-0-0	
ఆముదము (మిల్ డిలివరి) ఎక్సు పెల్లరు		
ఫర్ ఇండ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వ రకం	80-0-0.	

చక్కెర ధరలు

ప్యారీ		28-12-9
కానూరు	28-0-9	28-8-9
ఉయ్యూరు		28-4-9
సామర్లకోట		స్టాకులేదు

వెండి బంగారు ధరలు

చెన్నపురి, అక్టోబరు 1':—

సవరను 1-కి (బోకుధర)	28-9-0
సవరను 1-కి (నిల్లరధర)	28-9-6
మింటుబార్ గోల్డు రు॥1-కి (రెడి)	41-15-6
,, ,, (వాయి)	42-2-0
గోల్డుయూసా తులము 1-కి	41-10-6
సీమవెండి తులము 100-కి (రెడి)	63-14-0
వెండి ,, (వాయి)	63 14-0
వెండి తులము 1-కి	0-10-6

బొంబాయి మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, అక్టోబరు 14:—

బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజిలో యీవారాళ గిరాకి ఎక్కువగా నుండినందువల్ల ధరలు కొంత పెరిగెను. తాతాస్టీలు వెల తక్కువగా నుండెను. మిల్లు వాటాల వెల కొద్దిగా హెచ్చెను. అయితే వ్యాపారం తక్కువగా నుండెను. 3½% జి. పి. మార్పు లేకుండెను.

గవర్నమెంటు సెక్యూరిటీలు

2¾% 1948 52 97/14, 3% ఋణము 1941 100/-, 3% 1951/54 99/13, 3% 1963-65 95/-, 3½% వడ్డీ ప్రభుత్వపత్రములు 96/-, 3½% ఋణము 1947/50 103/4, 4% 1943 103/-5, 4% ఋణపత్రం 1960-70 119/8, 4½% 1955-60 114/10, 5% 1945-55 111/3, 3% 1946 102/-

మిల్లుల వాటాలు

అహమ్మదాబాదు అడ్వాన్సు 341/-, బొంబాయి కలంకారి 1280/-, సెంట్రల్ ఇండియా 391/-, సెంచరీ 449/-, కొలాబా 207/-, గోకాక్ 248/-, ఇండియన్ బ్లీచింగ్ 142/-, కోహినూర్ 512/-, సోనిక్సు 358/12, పోలాపూరు 5150/0, సెంట్లెక్సు 164/8, స్వదేశి 403/-, విష్ణుమిల్లు నూరి 1475/-,

మిశ్రమములు

ఆల్ కాక్ 616/4, బిలాపూర్ షుగర్ 241/4, బొంబాయి, బర్మా 516/4 బొంబాయి బర్మా(క్రొత్తది) 177/8 బొంబాయి స్టీం 372/-, బొంబాయి టెలిఫోన్ 85/-, బొంబాయిట్రామ్ 153/-, బ్రిటిష్ బర్మా పెట్రోల్ 3 7.0, సింధియా స్టీం 2:/7, వరాజ్ పూరు 43-0-0, ఆంధ్రవల్లి 780/-, తాతా పవర్ 1770/-, తాతా డైడ్రో 185/-, తాతా స్టీల్ (డిఫర్డు) 2047/8, తాతా (ఆర్డినరీ) 392/-, ప్రెమియర్ కన్ స్ట్రక్షన్ 126/-, ఇండియన్ ఐరన్ అండ్ స్టీల్ 32/-, బర్మా కార్పొరేషన్ 4/8/- ఇండియన్ కాపర్ 2/3/-, ఎలెక్ట్రిక్ ఆర్మేచరు 12/8, బొంబాయిసుబర్బను 185/-

సిమెంటు

అసోసియేటెడ్ సిమెంటు కంపెని 157/4 న్యూ ఇండియా ఇన్సురెన్సు 53/-, తాతా స్టీల్ 6% 1-వ ఋణము 215/-, 7½% ,, 2-వ ఋణము 151/12

బ్యాంకు

సెంట్రల్ బ్యాంకి 49/8, ఇంపీరియల్ పూర్తిగా చెల్లించినది 1607/8, సగము చెల్లించినది 401/-, బ్యాంకు ఆఫ్ ఇండియా 48/-, రిజర్వు బ్యాంకు 1 8 8

కొలాంబో రబ్బరు

కొలాంబో, అక్టోబరు 14

షీటు రబ్బరువెల చాప 55⅞ క్రేప్ 57½ సెంట్లు.

నిన్నటి ముగింపు వెలలు అవే.

సింహళపు పంటలు

కొబ్బెర (బారువ 1-కి) రూ. 34/00 కొబ్బెరనూనె తెల్లది (యఫ్. టి. బి. టన్ను 1-కి) రూ. 355 00 (సామకము)

(ఆ. ప్రె.)

మదరాసు మార్కెటు

స్వదేశీ మిల్లునూలుధరలు

మద్రాసు, అక్టోబరు 15:—

జపాను పట్టువలె కనబడునూలు

(5 పౌనుల కట్ట)	రు.	అ.	పై
34/2 నిప్పాన్ చలవరకం	16-14	0	
64/2 కనుగ చలవరకం	16-10	0	
84/2 నిప్పాన్ చలవరకం	18-14	0	
84/2 పూడ	18/14	84/2 నిప్పాన్ గ్రే	19/-

జపాను బూడిదవర్ణం ప్రత్తినూలు

(10 పౌనులకట్ట)			
పోగో	స్టాకు లేదు.		
,, పూడ	స్టాకులేదు	60 కౌంట్లకు	

జపాను రయాన్ నూలు (సింగిల్సు)

(10 పౌనుల కట్ట)			
(ఏ)			
పూడ	29-2-0	(150 నెం. 1)	జోతి 28-14-0
300 (ఏ) పూడ	120	(ఎ) పూడ	స్టాకులేదు

జపాను రయాన్ నూలు (డబుల్సు)

(10 పౌనులకట్ట)			
2/150	స్టాక్		
ఎలిఫెంటు	32-0-0	2/150 వాట్	ఎలిఫెంటు
32-0-0	2/150	సోపలో	2/120 నెమలి
38/-	2/120	పోపలో	

మధురమిల్లు నూలు 20 నెం. (10 పౌనులకట్ట) బూడిదరంగు.

40 నెం. (5 కట్ట)	6-10-0	
60 నెం (5 పౌనులు) బూడిదరంగు	10-0-0	
80 నెం (5 పౌనులు)		
(కోయంబత్తూరు మిల్లునూలు)		
40 నెం (10 పౌ) రంగవిలాస్	13 0 0	
40 నెం (10 పౌ) కాసుభోగ	13-0-0	
40 నెం (10 పౌ) కోయంబత్తూరు ఉడమాలపేట యితర రకాలు	13-4 0	
60 నెం పయనీరు (5 పౌనులు)	10-0 0	
కొత్తారి (5 పౌనులు)	9 15 0	
60 నెం యితర మిల్లులు (5 పౌనులు)	9 8 0	
,, ,,	9-12 0	

ఇత్తడి రాగిరేకుల ధరలు

గ్లో మెటల్ షీట్స్ ఎ. జి. సి.	20 × 40	
,, ,, (బారువ)	405-0-0	
రాగిరేకులు 20 × 40 (బారువ)	420 0-0	

మదరాసు రేడియో

(16-10-1941)

మదరాసు స్టేషను

(వి యు. యం. 211 మీటర్లు 41.27 మీటర్లు) ఉదయం: 7-30 గం. తెలుగులో వార్తలు. 7-40 గం. తమిళమున వార్తలు 7.50 గం. యుద్ధవార్తల విమర్శ. లేదా రికార్డులు. 8-0 గం. ఫిలింపాటల రికార్డులు. 8-15 గం. ఆంగ్లమున వార్తలు. 8-25 గం. చిత్తూరు శ్రీ ఎస్. గోపాలకృష్ణన్ (ఫిడేలు) 9-0 గం. ముగింపు.

2 వ ప్రసారం. మధ్యాహ్నము: 1-0 గం. శ్రీ ఏ. వి. నారాయణప్ప (గాత్రం) 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం కళాశాలకై ప్రసారం. 2-0 గం. తమిళమున వార్తలు. 2-5 గం. తెలుగులో వార్తలు. 2-10 గం. శ్రీ ఏ. వి. నారాయణప్ప (గాత్రం) 2-40 గం. ఫిలింపాటల రికార్డులు. 3-0 గం. ముగింపు.

(211 మీటర్లు) సాయంకాలం: 4-0 గం. పిల్లలకై విద్యావిషయిక ప్రసారం. (తమిళం) 4-30 గం. యూరోపియను సంగీతపు రికార్డులు. 5-0 గం. చిత్తూరు శ్రీ ఎస్. గోపాలకృష్ణన్ (ఫిడేలు) 5-45 గం. గ్రామఫోను రికార్డులు. 6-0 గం. ఆంగ్లమున వార్తలు. 6-5 గం. శ్రోతలనుండి లేఖలు. 6-15 గం. (తెలుగు నాటిక) 6-35 గం. శ్రీ సుశీల్ కుమార్ ముఖర్జీ (మురళి) 7-0 గం. తెలుగు ప్రసంగం. 7-10 గం. జంత్ర సమ్మేళనం. 7 25 గం. వాణిజ్య వార్తలు. 7-30 గం తెలుగులో వార్తలు. 7-45 గం. తమిళమున వార్తలు. 8-0 గం. తిరుచినాపల్లిలో వలె. 8 15 గం. స్థానికవార్తలు, ప్రకటనలు. 9.20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. 9-45 గం. యుద్ధవార్తలవిమర్శ. 10.0 గం. నుండి 60.98 మీటర్లలో వలె. 10-30 గం. ముగింపు.

(41.27 మీటర్లు.) సాయంకాలము 4-0 గం. నుండి 5-45 గం. వరకు 211 మీటర్లలో వలె. 5-45 గం. విరామం.

(60.98 మీటర్లు) పా. 6-0 గం. నుండి 6-35 గం. వరకు 211 మీటర్లలో వలె. 6-35 గం. మలయాళంవార్తలు. 6-45 గం. నుండి 7-45 గం. వరకు 211 మీటర్లలోవలె. 7-45 గం. హిందూస్థానీ రికార్డులు. 8-0 గం. నుండి 9-30 గం. వరకు 211 మీటర్లలో వలె. 9.30 గం. శ్రీ సుశీల్‌కుమార్ ముఖర్జీ (మురళి) 10-0 గం. గ్రామఫోను రికార్డులు 10-30 గం. ముగింపు.

* * *

తిరుచినాపల్లిస్టేషను

1 వ ప్రసారం. (896 మీటర్లు.) ఉదయం: 7-30 గం. గ్రామఫోను రికార్డులు. 7 40 గం. తమిళమున వార్తలు. 7-50 గం శ్రీ టి ఎస్. సుబ్రహ్మణ్యంపిళ్లై (ఫిడేలు) 8-15 గం. ఆంగ్లమున వార్తలు. 8-25 గం ఫిలింపాటల రికార్డులు. 9-0 గం. ముగింపు

2-వ ప్రసారము. మధ్యాహ్నం: 1-0 గం. గ్రామఫోను రికార్డులు. 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. శ్రీ టి. యస్ సుబ్రహ్మణ్యంపిళ్లై (ఫిడేలు) 2-0 గం. తమిళమున వార్తలు. 2-5 గం. విద్యావిషయిక ప్రసారం. (తమిళం) 2-30 గం. ముగింపు.

3-వ ప్రసారం. సాయంకాలం: 5-0 గం శ్రీ టి. ఏ. నాగస్వామిభాగవతార్ (గాత్రం) 5-45 గం సంగీతపాఠం. 6-0 గం. ఆంగ్లమున వార్తలు. 6-5 గం. గ్రామీయులకై ప్రసారం. 6 30 గం. శ్రీ టి. ఏ. నాగస్వామి భాగవతార్ (గాత్రం) 7-15 గం. యుద్ధసహాయంగూర్చి ప్రసంగం. 7-30 గం. ప్రకటనలు రికార్డులు. 7-45 గం. తమిళమున వార్తలు. 8 0 గం. శ్రీ మహారాజపురం విశ్వనాథ అయ్యర్ (గాత్రం), శ్రీ మైసూరు టి. గురురాజప్ప (ఫిడేలు), శ్రీ ఉమయాల్ పురం ఎస్. కేశయ్యరు (మృదంగం) 9-20 గం. ఆంగ్లమునవార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. 9-45 గం. యుద్ధవార్తలవిమర్శ. (బి. బి. సి. ప్రసారం) 10-0 గం. ముగింపు.

బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, అక్టోబరు 14:—

బొంబాయి ప్రత్తిమార్కెటులో ముగింపు వేళకు ధరలీ క్రిందివిధముగా ఉన్నవి:—

		రూ.	అ.	పై
బ్రోచ్ (క్రొత్త ఏప్రిల్-మే 1942)		210	8	0
ఉంగ్రా	(డిసెంబరు జనవరి)	168	8	0
,,	(మార్చి-1942)	164	0	0
బెంగాలీ	(డిసెంబరు-జనవరి)	134	12	0
,,	(మార్చి-1942)	136	4	0
,,	అత్యధికధర	218	12	0
,,	అత్యల్పధర	207	8	0

దూదిధర మందంగా నుండి తరువాతి కొంత అభివృద్ధి గాంచెను. మళ్లీధర తగ్గి ముగింపువేళకు స్థిరపడెను.

బొంబాయి పంటలు

బొంబాయి, అక్టోబరు 14:—

నోరుములు	(మే)	రూ	6-0 0
అరిశెనగలు	(మే)	రూ	8 7.0
వేరుసెనగలు	(సెప్టెంబరి)	రూ	41-6-6

(ఆ. ప్రె.)

ఆరోగ్యముగానుండు కుటుంబమే ఆనందకరమైన కుటుంబము

ప్రతిచోట తమ కుటుంబలోనివారికి ప్రతిదినము "ఓవల్‌టిన్" ఇచ్చుచున్న వేలకొలది ప్రజలను అనుసరింపుడు. రుచిగల యీ పానీయములో, ఆరోగ్యము బలము జీవశక్తి కలుగజేయు పదార్థములు కలవు.

పిల్లలు పెద్దలు ఒకేవిధముగా దీని రుచికి ఆనందింతురు. "ఓవల్‌టిన్" ప్రతి చుక్కలోను శరీరమునకు మెదడుకు, నరములకు ఆరోగ్యము బలము చేకూర్చు శక్తికలదు. మీరు ప్రేమించిన వారి సుఖము వారి ఆరోగ్యముమీద ఆధారపడియున్నదని జ్ఞాపకముంచుకొనుడు.

"ఓవల్‌టిన్" నానబోసిన బార్లీతోను శుభ్రమైన ఆవుపాలతోను ప్రకృతి సిద్ధముగా విలువగల విటిమిన్లు గల ఆహారపదార్థములతోను తయారుచేయబడిన ఆహారము. "ఓవల్‌టిన్"నే పుచ్చుకొనుడు. ఇతర పానీయములను పుచ్చుకొనకుడు.

"ఓవల్‌టిన్" రుచికలది. బలప్రదమైనది. వేడిగా గాని, చల్లార్చి గాని పుచ్చుకొనవచ్చును. దీనిని తయారుచేయుట అతి సులభము. తయారుచేయు విధము టిన్నులో కలదు.

అన్ని స్టోర్లలోను, కెమిస్టులవద్దను అమ్మబడును.

డిస్ట్రిబ్యూటర్లు:—

గ్రహామ్సు ట్రేడింగ్ కంపెనీ, (ఇండియా) లిమిటెడ్.

కెయిత్ నెస్ హౌస్, 310/311 లింగిచెట్టివీధి, మద్రాసు, మరియు కలకత్తా, బొంబాయి, కరాచీ, రంగూన్.

OV/61/40

నెలకు . . . రూ. 750/-?

పైన తెల్పినది బూటకము గాదు. "మినర్వా గోల్డు" ఏజంట్లు వేలకొలది డబ్బు ఆర్జించుచుండుటే తార్కాణము. "మినర్వా గోల్డు" దాని ఆభరణముల ఏజన్సీని తీసికొని మీరు కూడ డబ్బు సంపాదించవచ్చును. ఎన్నటికిని మెరుగుపోకుండయుండు కెమికల్ బంగారము మినర్వా గోల్డు ఒక్కటే. దానితో అన్ని విధములను ఆభరణములు తయారు చేయవచ్చును. "మినర్వా గోల్డు" ఒక్కటే గాక మావద్ద దాని ఆభరణములుకూడ దొరకును.

ఏజంట్లకు, ఏజన్సీమరతుల పత్రములు, బొమ్మల క్యాటలాగు, 3 తులాలు "మినర్వా గోల్డు", 2 జతల చెవిపోగులు, 2 చేతిఉంగరములు శాంపిల్సుగా పంపబడును. (2-90)

THE NEW MINERVA
GOLD WORKS, SEC. 207.
Kashmir Gate, Delhi.

కొలినాస్ రక్షణకు వయోభేదము లేదు

దంతవైద్యులు వేలకొలదిమంది కొలినాస్ Kolynos, పెద్దలకే కాకుండా పెరిగే పిల్లల దంతముల రక్షణకు గూడ సిఫార్సుచేయుచున్నారు. కొలినాస్ Kolynos దంతములను సునాయాసముగా, సున్నితముగా పరిశుభ్రపరచును. దంతముల క్షీణదశకు కారణమైన అపాయకరమగు క్రిముల బారినుండి రక్షించును.

మీ పిల్లల దంతములను, నోటిని సునాయాసముగా కొలినాస్ Kolynos తో పరిశుభ్రపరచుకొనుడు. ప్రతిదినము ఉదయమున రాత్రి రెండుసార్లు దంతములను పరిశుభ్రము చేసుకొనవలెనని పిల్లలకు నచ్చచెప్పుడు. కొలినాస్ వల్లని అనుకూలమైన రుచి పిల్లలకు ఎక్కువ ఇష్టము.

కొలినాస్ Kolynos లో జంతు క్రొవ్వు లేదు. మానవహస్తముతో స్పృశింపబడదు.

పోడిమికి పెద్ద ట్యూబు కొనుడు.

KOLYNOS
the economical
DENTAL CREAM

KOLYNOS DENTAL CREAM

మద్రాసు హైకోర్టు:

ఉరిశిక్ష తొలగించిరి

(న్యా॥ బర్న్, న్యా॥ లక్ష్మణరావు గారలు)

చెన్నపురి, అక్టోబరు 14:—

కడపజిల్లా ఏటూరు గ్రామవాస్తవ్యుడైన నరివిరెడ్డి హత్యానేరమొనర్చిన రిషర్టు ట్రయల్ సందర్భమున న్యాయమూర్తులు తీర్పు నిచ్చిరి.

19-1-1941 తేదీన భూమి తగాదాను పూర్వవైరుధ్యమును పురస్కరించుకొని చిన్నమూరారెడ్డి అనునతనిని ఏటూరు గ్రామంలో నేరస్థుడు హత్యచేసెనని కడప సెషన్సు జడ్జి ఉరిశిక్ష విధించిరి.

న్యాయమూర్తులు ప్రాసిక్యూషను కథనమునందు దోషములున్నవనుచూ, ముద్దాయి నేరము చేసెననుటకు తగిన సాక్ష్యాధారము లేదనుచూ, అతని శిక్ష తొలగించుచు విడిచిపుచ్చిరి.

శ్రీ కె. యస్. జయరామయ్యరు, శ్రీ సి. కె. వెంకటకృష్ణన్, శ్రీ వి. వి. రాఘాకృష్ణన్ గారలు ముద్దాయితరపునకు, పబ్లికు ప్రాసిక్యూటరు ప్రభుత్వము తరపునను వాదించిరి.

జామీను నిరాకరణ

ట్రాంవేవర్కర్లయూనియన్ వైస్ ప్రెసిడెంటుఅగు శ్రీ వి. మురుగేశన్ పై చీఫ్ ప్రెసిడెన్సీ మేజస్ట్రేటుఎదుట భారతరక్షణలక్రింద నేరము మోపబడినసందర్భమున దాఖలుచేయబడిన జామీను దరఖాస్తును న్యాయమూర్తి అనుమతినివ్వలేదు.

సెప్టెంబరు 14 వ తేదీన టెయిలర్సు అసోసియేషను ఆధ్వర్యమున జరిగిన సభలో అతడు ప్రసంగించెననియు, అందు విద్వేషకరవిషయము లుండెననియు, నేరము మోపబడెను. చీఫ్ ప్రెసిడెన్సీ మేజస్ట్రేటు లోగడ జామీనుదరఖాస్తు అంగీకరించలేదు.

శ్రీ ఎస్. సూర్యప్రకాశం పంతులవారు తరపు వాదించిరి.

నూత్న వ్యవస్థ

భారతదేశమునకు స్థానము

శ్రీ సత్యమూర్తిగారి భావములు

బొంబాయి, అక్టోబరు 14:—

"ఈ యుద్ధమైన తరువాత ప్రజాప్రతినిధి ప్రభుత్వము నెక్కడ నెలకొనుండ నుండును. ఈ యుద్ధానంతర మేర్పడుచున్నవ్యవస్థ ప్రజాప్రతినిధి ప్రభుత్వపద్ధతికి దోహదమొసంగుట మాత్రమేగాక, మానవకోటి భద్రతకుగూడ కారణభూతమగును" అని నేటిసాయంకాలం ప్రోగ్రెస్ గ్రూపుసభ ఎదుట నుపన్యసించుచు శ్రీ సత్యమూర్తిగారు చెప్పిరి. మరియు ఆయన యిట్లుచెప్పెను. సరపరాగ్రులును చంపు ప్రస్తుతకాల యుద్ధపద్ధతిని నాగరిక ప్రపంచమునుండి వెలుగొట్టవలెను. మానవ స్వభావములో ధర్మసుగుణము ండుటవలన యుద్ధములు లేకుండచేయుట వీలగునని నేను తలచుచున్నాను.

యుద్ధములు లేకుండచేయు పద్ధతులు

అన్ని దేశములను నిరాయుధము చేయుట వలన యుద్ధములు లేకుండబోవును. వెంటనే యిట్లుచేయుట సాధ్యముకాకపోయినను క్రమేణ దేశములను నిరాయుధముచేయుటచే ఉత్తరోత్తర ఆసలు యుద్ధములే లేకుండ బోవును. అంతర్జాతీయ వివాదములు యుద్ధముచే పరిష్కారము చేయబడరాదను సూత్రమును అంగీకరించుటవల్లగూడ యుద్ధము లేకుండాబోవును.

అట్లాంటిక్ ప్రకటన

వార్సలీసు సంధిపత్రములో జరిగిన పొరబాటే అట్లాంటిక్ హక్కులపత్రము విషయమై గూడ జరిగెను. కొన్ని దేశములు దురాక్రమణచేయువారని చెప్పి, వారిని నిరాయుధముచేయవలెనని అట్లాంటిక్ ప్రకటన కోరుచున్నది. కాని దురాక్రమణచేసిన వారెవ్వరు అను విషయము వివాదగ్రస్తమై యున్నది. యుద్ధానంతరము నాగరిక దేశములవారందరు కలసి, అమానవీయ యుద్ధ పద్ధతులను నిషేధింపవలెను. పౌరులపై బాంబులువేయుగూడదు, సముద్రములమీద యిష్టమువచ్చినట్లు నావలను ముంచగూడదు. విషవాయువును ప్రయోగింపరాదు. అని నిర్ణయింపవలెను.

వ్యక్తులు, కంపెనీలు ఆయుధములు తయారు చేయరాదు. ఆయుధములను ప్రభుత్వమువారు మాత్రమే తయారు చేయవలెను. దురాక్రమణ గావించిన దేశమునకు ఆయుధముల నమ్మరాదు. అధర్మముగా ప్రవర్తించి న్యాయమునకు బదులు బలమును ప్రయోగింపదలచువారు యుద్ధము చేయ వీలు లేనట్లు చేయవలెను. విదేశాంగ సంబంధములలో రహస్యము పనికి రాదు. అంతర్జాతీయ పెట్టుబడిదారుల వ్యాపారములను తొక్కిపట్టి, యుద్ధం చేయువారికి వారు పెట్టుబడి పెట్టకుండ చేయవలెను.

ప్రజాప్రతినిధి ప్రభుత్వము

చాలదేశములలో ప్రజాప్రతినిధి ప్రభుత్వము మెరుగైనది. అది ధర్మమయ్యెనని గూడ చెప్పవారుగలరు. ప్రజాప్రతినిధిప్రభుత్వము భారతదేశమునకు తగదు. మరియొక ప్రభుత్వవిధాన మురవలెనను అనికొందరనుచున్నారు. మానవస్వాతంత్ర్యమును గౌరవించు వాగరక దేశము లన్నిటికిని ప్రజాప్రతినిధి ప్రభుత్వము మంచిదే. ఎన్నిలోపములున్నను యుద్ధానంతరము ప్రజాప్రతినిధి ప్రభుత్వపద్ధతి నెడకుండనుండునదియే నా యుద్దేశ్యము. ఈ దేశములోగూడ ప్రజాప్రతినిధిప్రభుత్వము స్థిరపడును. మనకనేకలోపములుకలవు. ఐనను మనము ఆత్మస్వాతంత్ర్యవాదులము. మన స్వాతంత్ర్యమును మనము కాపాడుకొనము. ఈ యుద్ధమైనతరువాత ప్రజాప్రతినిధిప్రభుత్వ మేర్పడునట్లు మనముచూడవలెను. నేటి ప్రజాప్రతినిధిప్రభుత్వములో మార్పులు కలుగవలెనుటకు నిజమే. కొందరు చాలధనికులు, కొందరు గర్భదరిద్రులుగా నుండు పద్ధతిపోవలెను. ప్రజాప్రతినిధి ప్రభుత్వము క్రింద వీదల కీడవెనము పోవునట్లు మనము చేయవలెను. అసమానత్వము, ఆకలి, రోగములు, అజ్ఞానము పోవునట్లు మనముగూడ పలెను.

సోషలిజములో నష్టకము లేదు

సోషలిజములోను, కమ్యూనిజములోను నాకు నమ్మకములేదు. వ్యక్తిఆస్తులను రద్దుచేయుటకు భారతీయులంగీకరింపరు. నియంతృత్వము కూడ వారంగీకరింపరు. ఆర్థిక అసమానత్వమును తొలగింపవలెను.

సర్కసు ఏనుగకు ఆగ్రహము

మావటివానిని చిత్రవధగావించుట

ఆదవానిలో విషాద సంఘటనము

(స్వకీయవిలేఖరి)

ఆదవాని, అక్టోబరు 14:—

ఈవూరియందు "దెకర్నాటిక్ సర్కసస్" వారువచ్చి ప్రదర్శనములు గావించుచున్నారు. సర్కసులో నొక పెద్ద ఏనుగ, దానిపిల్ల చిన్నఏనుగ గలదు. ప్రతిరోజుఉదయం మామూలు మేరకు మావటివాడు ఊరు వెలుపలికి ఏనుగులను తోలుకపోవుచుండెడివాడు. నిన్న మామూలుగ వెళ్లుచుండెను. ఆఏనుగ వెంబడి రుండగీండ్రబాలురు వచ్చుచుండిరి. బాలురు ఆఏనుగపిల్లను రాళ్లతో రువ్వుచు దానిని హింసపెట్టు చుండిరి. ఏనుగపిల్ల బాధనోర్వక చాలసారులు అరచినది. పెద్దఏనుగ వెనక్కుతిరుగుచు, బాలురను తొండముతో గొట్టుటకై ప్రయత్నించెను. మావటివాడు ఏనుగుమీదకూర్చొని అంకుశముతో పొడుచుచుండెను. అంకుశము దెబ్బకు పెద్దఏనుగ తాళలేక తనమీద ఉన్న మావటివానిని క్రిందికి పడవేసి తొండముతో కాలుపట్టుకొని గిరగిరత్రిప్పి పేలుకొట్టి తన కాలుతో మావటివానిని తొక్కి చంపివేసినది. మావటివానిని ఆస్పత్రికి కొంపోయిరి. దారిలోనే చచ్చిపోయినాడు. వానిశవము పోస్టుమార్టంచేసి ఏనుగు తన కనికరిస్తుకొన్నదని తీర్మానించిరి. మావటివాని చావుకు దుండగీండ్రబాలురు కారణమగిరి.

బాపట్ల పంచాయతీ ఎన్నికలు

అక్టోబరు 14:—బాపట్ల పంచాయతీ ఎన్నికలు జరిగి, ఓట్లలెక్క యీనాడు జరిగినది. శ్రీ కనమాల దేవదానం, మద్దపాని నాగయ్య, అడివిళ్ల రంగనాయకులనాయుడు, నీలం రామయ్య, బొమ్మసెట్టి సుబ్బయ్యా, చోరగుడి ప్రకాశరావు, పాలపర్తి, ఆదిశేషయ్య, అహమద్ ఖాన్, పిండిబోయిన మస్తాన్, గొర్ల బసవయ్యగార్లు ఎన్నుకొనబడిరి. శ్రీ దర్శనమల్లి శామ్యులు, వైనేడి పెంటాయ, జొన్నలగడ్డ సత్యనారాయణ, అన్నం వెంకటనారాయణ, భీమా తాతయ్య, నారాయణం రంగాచార్యులుగార్లు పోటీలేక ఎన్నుకొనబడిరి. (స్వ. వి)

ప్రజోపయోగములను సంస్థలన్నియు ప్రభుత్వముచే నిర్వహింపబడవలెను. 100 కి యిన్నివంతులు లాభము పొందవచ్చును అంతకంటె యెక్కువలాభములు పొందరాదని శాసింపవలెను.

అట్లాంటిక్ ప్రకటనలో మినహాయింపులు

"ప్రస్తుత బాధ్యతలకులోబడి" అని అట్లాంటిక్ ప్రకటనలోకల మాటల విషయమై శ్రీ సత్యమూర్తిగారు ప్రస్తావించి, బలవంతులు బలహీన దేశములు ముడిపదార్థములను సంగ్రహించి, తయారైన తమ సరుకులను బలహీన దేశములకు పంపుట కిది అవకాశమొసంగు చున్నది. అని చెప్పిరి. చీనా, భారత దేశముల వంటి పెద్ద దేశములలో కొన్ని పెద్ద పరిశ్రమలు మాత్రమే యుండెను. ఈ దేశములలో గృహపరిశ్రమలను యెక్కువగా వృద్ధిచేయుటకు అవకాశము కలదు అని ఆయన చెప్పెను.

నూతన వ్యవస్థలో విద్యాపద్ధతి మారవలెను. తమ దేశమే గొప్పది, ఇతర దేశములు అనాగరిక దేశములని యప్పుడు బాలురకు ఉద్ఘాటాలతో బోధింపబడుచున్నది. ఇట్టి భావములవలన యుద్ధములు తలఎత్తించుచుండెను అని శ్రీ సత్యమూర్తిగారనిరి.

నూతన వ్యవస్థలో భారతదేశ స్థానము

నూతన వ్యవస్థలో స్వతంత్ర భారతదేశము చాలముఖ్యస్థానము వహించును. కాని భారతదేశము తన సమస్యలను పరిష్కరించుకొన్నగాని భారతదేశమునకు స్వాతంత్ర్యము లభింపదు. సదాశయములకలిగి స్త్రీ పురుషులసహాయముతో భారతదేశము తన సమస్యలను పరిష్కరించుకొనగలదు. అనేక ఆటంకములున్నవి భారతదేశమునందు పరమత్యాగు కలుగవస్తది. భారతదేశము స్వతంత్రమైనప్పుడు ప్రపంచమునకు ఒక సందేశముసంధదగియుండును. అదియే గాంధి మహాత్ముని అహింసా సందేశము. ప్రపంచముయొక్క కష్టములు తీరుటకు ఉత్తరోత్తర అహింసయే సాధనభూతము గానుండునటు టే మాత్రము సందియములేదు అని సత్యమూర్తిగారు చెప్పిరి. (ఆ. ప్రె)

యుద్ధానంతర విద్యాప్రణాళిక

(౯)

ఇప్పటినుండియే తయారుచేయుట క్షేమకరము

శ్రీ కృష్ణస్వామి అయ్యంగారి సూచనలు

(స్వకీయ విలేఖరి)

బళ్లారి, అక్టోబరు 13:—

యుద్ధానంతరము మరల ఇట్టి ప్రపంచ సంగ్రామములు ప్రబలకుండ నుండుటకుగాను విద్యావిషయక ప్రణాళికను, ఇప్పటినుండే, ఆలోచించి తయారు చేయవలసిన అవశ్యకత కలదని, విద్యావారస్మారకోపన్యాసమునర్పుచూ, దత్తమండల కళాశాల ఆంగ్లేయ ప్రాధ్యాపకులైన కృష్ణస్వామి అయ్యంగారు స్థానికపురప్రముఖులకొన్నత పాఠశాలలో జరిగిన బహిరంగసభలో హెచ్చరించిరి. జిల్లా విద్యాధికారియగు, అబ్దుల్ ఖయ్యూమ్‌గారధ్యక్షత వహించిరి.

కృష్ణస్వామయ్యంగారు తమ ఉపన్యాసమున ఇట్లు చెప్పిరి:—

భారతప్రభుత్వ విద్యావిషయక కమీషనరను సార్జంటుగారన్నట్లు, నేటి విద్యాప్రణాళిక కడులోప పూరితము గా నున్నది, అనవసరమగు విద్యను గఱపి కాలహరణ మొనరించుట మాని, సెలవుదినములనుత్తరించి, విద్యాకాలమును త్వరపరచి, ప్రత్యేక శిక్షణ, తరిఫీదు సొసంగుట కనువైన వసతిగృహముల నుండిన విద్యాసంస్థలను స్థాపింపవలెను. అవసరములకు చాలనిపేతనములను ఉపాధ్యాయుల కిచ్చుటవలన వారికి వృత్తిలో ఉండవలసినంత ఉత్సాహము లేదు కాన వారికి వేతనములను హెచ్చించవలెను. నిరుద్యోగము ప్రబలుటకు కారణము యువకులకు చొరవ, కాంక్ష, ఆదర్శములు లేకుండిన పరిస్థితులు లనేకలదు. పూర్వపు యుద్ధములు నడిచిన పిమ్మట, కాలపరిస్థితులలో కలిగిన మార్పుల కనుగుణముగా, విద్యాప్రణాళిక సవరింపబడకపోవుటచేతనే, మఱల నేడు ప్రచండ సంగ్రామము ప్రపంచము నావరింపకలిగెను. ఇకముందైన ఇట్టి ముప్పు పునః ఉత్పత్తిల్లనవసరము లేకుండ, యుద్ధానంతర విద్యాప్రణాళిక నిప్పటినుండే తయారుచేయవలయునని, ఆచార్యులు హెచ్చరించిరి.

బళ్లారి ఆంధ్ర యువజన సంఘ వార్షికసమావేశము

బళ్లారి, అక్టోబరు 13:—

బళ్లారి ఆంధ్ర యువజనసంఘ వార్షికసమావేశము, నిన్న క్రిష్ణమాచారి స్మారకమందిరములో జరిగినప్పుడు, నూతన కార్యనిర్వాహకవర్గపు ఎన్నికలు జరిగెను.

హెచ్. లింగారెడ్డి, అడ్వొకేటు గారగ్రామాధిపతిగానుండిరి.

హెచ్. సీతారామరెడ్డి, ఎం. యల్. ఏ. గారధ్యక్షులు, ఎ. శేషశాస్త్రిగారు, కార్యదర్శి, హెచ్. లింగారెడ్డి, డి. వేణుగోపాలాచారి, యం. బిందుమాధవశర్మ, కె. వి. సుబ్రహ్మణ్యేశ్వరరావు, యస్. వృత్యాజయశాస్త్రి, యస్. వి. నాయుడు, కె. యస్. నరసింగరావు, కె. శంకరయ్య, కే. అచ్చయ్య డాక్టరుగార్లు కార్యనిర్వాహక సభ్యులుగా ఎన్నుకొనబడిరి.

క్రిష్ణమాచార్యుల స్మారకభవననిర్మాణోపసంఘమునకు సభ్యులుగా, సీతారామరెడ్డి, బిందుమాధవశర్మ, వేణుగోపాలాచారి, కార్యదర్శి, శంకరయ్యగారు నియమింపబడిరి. పూర్వపుకార్యదర్శియగు పి. సాంబయ్యగారి సేవనభినందించిరి. (స్వ. వి.)

చిత్తూరులో శ్రీ రామలింగస్వాముల జయంతి

చిత్తూరు, అక్టోబరు 13:—

అక్టోబరు 10 తేదీనుంచి నిన్నటివరకు భక్తూరులో చిత్తూరు జీవకారుణ్య సమాజమువారి స్థితి, రామలింగస్వాములవారి జయంత్యుత్సవము జరిపిరి.

ఆదివారమున మదరాసు వాస్తవ్యులు, శ్రీ టి. వి. కళ్యాణ సుందరమొదలియారుగారు, శ్రీ టి. పి. మీనాక్షి సుందరపిళ్లెగారు, స్థానిక ప్రముఖులు శ్రీ స్వాములవారి సద్జీవితమునుగూర్చి ఉపన్యసించిరి.

ఈ మూడురోజులలోను వీదలకు విరివిగా అన్నదానము చేయబడినది. (స్వ. వి.)

పర్తకగుమాస్తాలకు సౌకర్యములు

చట్టముతయారుచేయు ఉద్దేశము లేదని ప్రభుత్వం తెలుపుట

(స్వకీయవిలేఖరి)

చీరాల, అక్టోబరు 12:—

గతమాసములో ఈవూరి షాప్ ఎంప్లాయిస్ యూనియన్ వారువారిసాధారణసభలో బొంబాయి, బెంగాలు రాష్ట్రములలోవలె ఈరాష్ట్రములోగూడ వర్తకగుమాస్తాల పని చేయుకాలము, జీతములను తదితర వారి క్షేమములను కాపాడు 'షాప్ ఎంప్లాయిస్ అసిస్టెంట్సు' చట్టము అను పేరుతో చట్టమును చేయమని మద్రాసుప్రభుత్వమువారిని కోరిరి. ఆ తీర్మానము ప్రభుత్వమునకు పంపగా ఈవూరి యూనియన్ కార్యదర్శికి అట్టిచట్టమును చేయువిషయములో తాము ఎట్టి చర్యదీసుకొనుటకు ఉద్దేశించలేదు అని ప్రభుత్వమువారు జవాబుయిచ్చిరి.

బందరు తాలూకా యువజన మహాసభ

జి. వెంకటసుబ్బారావుగారి అధ్యక్షతను పెడనలో జరుగుట

పెడన, అక్టోబరు 13:—

ఈ నెల 10 వ తారీఖునుండి పెడనలో బందరుతాలూకా యూత్ ఒలింపిక్ పందెములు పెడన యువజన వ్యాయామమండలి వారి యాజమాన్యమున జరుపబడ్డాయి. తాలూకాలోని వివిధప్రాంతములనుండి అరువదిచిన 200 మంది యువకులు, చెడుగుడు, పరుగులు, ఈత, మొదలైన పోటీలలోపాల్గొన్నారు.

నిన్న సాయంత్రం బందరుతాలూకా ప్రథమయువజనమహాసభ, బెజవాడ తాలూకా యువజనసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ జి. వెంకటసుబ్బారావుగారి అధ్యక్షతను జయప్రదంగా జరిగింది.

బందరుతాలూకా గ్రంథాలయ అధ్యక్షులైన శ్రీ భట్ట కనూరస్వామి గారు సభను ప్రారంభించారు

తీర్మానములు

ప్రభుత్వ నిర్బంధ విధానము వయోజన విద్యాప్రచారాన్ని నిషేధిస్తూ ప్రభుత్వమువారు జారీచేసిన ఉత్తరువును రద్దుచేయించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానములు చేయబడెను.

నూతన కార్యవర్గము

నూతన సంవత్సరానికి యీదిగువవారు కార్యనిర్వాహక సభ్యులుగా ఎన్నుకొనబడ్డారు.

శ్రీయుతులు మెట్ల వీరయ్యగారు అధ్యక్షులు, శింగంశెట్టి సుబ్బారావుగారు ప్రధాన కార్యదర్శి, వార్త సుబ్బారాయుడుగారు సంయుక్త కార్యదర్శి, పల్లిపాతుల సుబ్బారావుగారు, యర్రా త్రిశూలపాణిగారు, శ్రీ కాగితి సుబ్బారావుగారు, గుండాబత్తుల ఆంజనేయులుగారు, రాజులపాటి నరసింహారావుగారు, బత్తిన రాఘవయ్యగారు, సభ్యులు.

పోటీలలో గెలిచినవారికి బహుమతుల నిచ్చుటతో సమావేశము ముగిసెను. (ఇ. వి.)

దొంగలు దొరుకుట

చెన్నపురి, అక్టోబరు 14:—

చీనాబజారులో జలాలు వాచీకంపెనీ భవనమునందు కొన్నాళ్లక్రింద రూ 5000 విలువగలసొత్తు దొంగలింపబడెను. పోలీసువారు నిన్నరాత్రి మునుస్వామి, చలపతి, దొరస్వామి నాయకరు అనువారలను అరెస్టు చేసిరి. కృష్ణప్పనాయకు వీధియందు మాధరావు అనువానియింట వెతుకగ వాచులు, చిన్న కెమారాలు దొరికినవి. కెమారాలు కొనుకు కంపెనీవని తేలిసెను. మాధరావు కూడ అరెస్టుచేయబడెను. తరువాత దొంగసొత్తంతా దొరస్వామి నాయకరు యింట్లో దొరికినది.

పింఛనునర్సులకు తిరిగివని

ప్రభుత్వంవారి వైద్యశాఖయందు తగ్గించిన నర్సులు దొరకనందున, యుద్ధకాలమునందు వైద్యపదస్థలలో ఫించనుగొన్న నర్సులను తిరిగి పనిలో నియమించుటకు ప్రభుత్వం వారనుమతించిరి. ఆ రోగ్యార్హత ఉన్నవారినే ఏడాదికి మించకుండా నియమింతురు. వారికి పింఛను గైకొన్నపుడెంత జీతం యిస్తుండేవారో అంతజీతం (పింఛను మొత్తం మినహాయించి) యిన్నాళ్లు, ఇతర సాధారణపు అలవెన్సులన్ని యిస్తారు.

సునాయాస పజిల్సు నెం. 3, రాజమండ్రి.

గెలవండి!! రు. 2,500 అతి సులభముగ!!
ముగింపు తేదీ!! (ముగింపు తేదీనకూడా కూపన్లను పంపుకోవచ్చును.) ఫలితముల తేదీ!!
25-10-41 గమనించుడు:—కొప్ప ప్రత్యేక బహుమానాలనిచ్చు పజిల్సు సంస్థ ఇదియే!! 28-10-41

అతిసులువైన యీ "సునాయాస పజిల్సు"ను ఆంధ్రులందరు ప్రోత్సహించి, మంచి పేరును పొందుడు.

రు 60 ల రుసుముతో 420 కూపన్లను పూరించి పంపువారికి, వారికి వచ్చు 1, 2, తరగతుల ప్రైజులుగాక, ప్రత్యేక బహుమానాలు, గెలిచినను, గెలవకపోయినను గ్యారంటీగా యివ్వబడును. 4 సవరన్ల డాలరుచెయిను, లేక రు. 120 కరీదుగల బంగారపు (సవరను) గాజులు, లేక 4 సవరన్లు లేక ర్యాలీసైకిల్సు ఇవ్వబడును. ముందుగా రు 60 లను పంపుకొని మీపేరును మీకు కావలసిన వస్తువునకు మావద్ద రిజిష్టరుచేయించుకొని 420 అచ్చుకూపన్లను మావద్దనుండి తెప్పించుకొని వ్రాసి పంపుడు. రు 30 లకు 210 కూపన్లు వ్రాసి పంపవచ్చును. పైజెప్పిన బహుమానములలో సగము ఇవ్వబడును, గ్యారంటీ!! 1-వ పజిలునందు 3 ర్యాలీసైకిళ్లు 3 స్లరికి ఇవ్వబడెను. 2-వ పజిలునందు 13 ర్యాలీసైకిళ్లున్ను, ఒక గ్రామఫోను 28-10-41 తేదీనుండి యివ్వబడును.

కూపను 1-కి రుసుము రు 0-8-0; 7 కూపనులు రు 1-0-0; 7 కూపన్లకు తక్కువ పంపగూడదు. ఫలితములకొరకు రు 0-0-9 స్టాంపును పంపుకోవలెను. (ఈ పజిలుయొక్క క్రిసాల్యూషను రాజమండ్రి ఆంధ్రబ్యాంకియందు డిపాజిట్ చేయడమైనది.)

(కూపను) ఆధారములు:—అన్నీ అడ్డమే.

ఈకూపనులో 3 పదములు గలవు. ఆపదముల జవాబులు మాసీలుచేసిన కూపనుకు సరిపోయినయెడల

మొదటి	బహుమానం	రు. 1000
ఒకపదము తప్పినచో	,,	రు. 500
ప్రత్యేక బహుమానాలు	,,	రు. 1000

1	ప	
2	జి	
3	లు	

= 1 తరుచుగా స్త్రీలు 'దీనిని' కోరెదరు.
= 2 'ఇది' లేని గృహములుకూడా కలవు.
= 3 ప్రజలు 'దీనిని' నీచముగాచూచెదరు.

ఈ ప్రత్యేక బహుమానాలు ఎన్ని ఆయినను గ్యారంటీగా 14—11—41 తేదీనుండి ఇవ్వబడును.

కూపను పూరించుటకు వాడవలసిన జవాబు పదము లివియే! (శబ్దరత్నాకరములోనివి.)

1. పక్క = పడక, పడు = ఫలుపు, పప్ప = భక్ష్యము, పచ = వంట, పవి = కుశలము, పస = సమృద్ధి, పస్సె = పాటలవర్ణన
2. జిగి = కాంతి, వెలుగు, జిడ్డ = కలత, జిడ్డి = మోటుగుడ్డ, జిత్తు = మాయ, జిద్దు = జగడము, జియ్య = దేవుడు.
3. లుంగీ = అడ్డగుడ్డ, పొవడ, లుక్కు = లోపము, లుచ్చా = నీచుడు, లులి = తక్కువ

పరా:—రుసుమును క్రాసుచేయని పోస్టలు ఆర్డరు, లేక మనియార్డరు, రశీదుతో పంపవలెను. ఈ పజిలుయొక్క అన్ని విషయములలో ప్రొప్రైటరుగారి తీర్పే ఖాయము. అందుకు అభ్యర్థులందరు బద్ధులు. ఈ కూపన్లను కాగితములమీద గట్టుగీచి వ్రాసిపంపుడు.

గమనిక:—2-వ, పజిల్ బహుమానాలు 28-10-41 తేదీ నుండి పంచబడును. ఈ పజిల్‌నందు గెలుపొందినవారు వారి ప్రైజు సొమ్మును 3-వ పజిల్‌నందు మినహాయించకూడదు. 3-వ పజిల్ బహుమానాలు 14-11-41 తేదీ నుండి పంచబడును. హెచ్చు కూపనులను పంపువారు తప్పక 1, 2 తరగతుల ప్రైజులను గెలుపొందెదరు.

2 పజిలు కీ సొల్యూషను.

1	సు	ద్ది
2	నా	ట
3	యా	మ్వ
4	స	గ్గు

ఈ పజిలునందు 5 గురు మొదటి ప్రైజునకున్ను, 23 స్గురు 91 ప్రైజులతో 2-వ ప్రైజునకున్ను, 61 మంది 767 ప్రైజులతో 3-వ ప్రైజునకున్ను, గెలిచిరి.

రు. 60 లను ముందుగా పంపివారి పేర్లను రిజిష్టరు చేయించుకొని 420 కూపనులను వ్రాసి పంపిన యీ దిగువవారికి 13 ర్యాలీ సైకిళ్లు, ఒక గ్రామఫోను 28-10-41 తేదీ నుండి ఇవ్వబోవుచున్నాము.

1. యలవర్తి వెంకట్రాయుడు చౌదరిగారు, ఇసుకపల్లి, కోపల్లి తాలూకా. 2. కె. చంద్రారెడ్డిగారు, బ్రాంచి పోస్టుమాస్టరు, యల్లాయపాలెం, (నెల్లూరుజిల్లా). 3. శ్రీపాద కామేశ్వరరావుగారు, ఆలమూరు. 4. పి. బాలకృష్ణయ్యగారు, ముమ్మిడివరం, రాజోలు తా॥ 5. నెల్లూరి గోపాలకృష్ణయ్యగారు, ఇసుకపల్లి. 6. వై. వి. యస్. నాయుడుగారు, నాయుడుపేట, (నెల్లూరుజిల్లా). 7. వై. సత్యనారాయణగారు, నాయుడుపేట. 8. పి. పి. నరసింహశర్మగారు, నాయుడుపేట. 9. అడ్డంకి శ్రీరామచంద్రమూర్తిగారు, దుర్ల, తూ॥ గో॥ 10. బి. భాస్కరాచార్యులుగారు, ఉప్పలూరు. (కడపజిల్లా) 11. వంకా శ్రీరామమూర్తిగారు, బి. ఏ., కాకినాడ. 12. కే. జోగిరాజుగారు, బి. యస్. సి., కాకినాడ. 13. వి. కామేశ్వరరావుగారు, కాకినాడ.

ఒక "హిస్‌మాస్టరువాయ్స్" గ్రామఫోను:—పి. కృష్ణమూర్తిగారు, నాయుడుపేట.

మొదటవచ్చిన కవరుకు రు. 20 లు:—వెంపటి వెంకటేశ్వరరావుగారు, కైకలూరు, ఇవ్వబడును. హెచ్చు కూపనులను 1200 పైగా పంపిన వీరిద్దరికి ఒక్కొక్క సవరను (కాసు) ఇవ్వబడును. 1. వై. వి. యస్. నాయుడుగారు, నాయుడుపేట. 2. వంకా శ్రీరామమూర్తిగారు, బి. ఏ. కాకినాడ. మొదటి ప్రైజునకు రు. 600 లను 5 గురు గెల్చిరి. ఒక్కొక్కరికి రు. 120 చొప్పున పంచబడెను. 1. బి. భాస్కరాచార్యులు, ఉప్పలూరు, (కడపజిల్లా). 2. పిరాట్ల కొండయ్య, రాజమండ్రి. 3. వి. కామేశ్వరరావు, కాకినాడ. 4. పి. కృష్ణమూర్తి, నాయుడుపేట. 5. బి. సింహాచలం, ఏలూరు.

రెండవ ప్రైజునకు రు. 400 లను 23 స్గురు 91 ప్రైజులతో గెల్చిరి. ప్రైజు 1-కి రు. 4-6-4 చొప్పున పంచబడెను.

మూడవ ప్రైజునకు రు 250 లను 61 మంది 767 ప్రైజులతో గెలిచిరి. ఒక్కొక్క ప్రైజునకు రు 0-5-1 చొ॥ పంచబడెను.

ఈ 2,3 తరగతులలో గెలిచినవారి లిస్టున్ను, పూర్తిలిస్టున్ను, ప్రత్యేక పేపరులో అచ్చువేసి ఇందు పాల్గొనిన అభ్యర్థులందరికి పంపడమైనది.

ఇందు ఉదహరించిన ప్రత్యేక బహుమానాలకొరకు ఆలసించక త్వరపడినవారలకు వారు పంపు సొమ్ముకన్న రెట్టింపు విలువగల వస్తువులున్ను, గెలిచే ప్రైజుసొమ్మును గ్యారంటీగా పొందగలరు. స్త్రీలుమాత్రం రు 55 లే పంపుకోవచ్చును. 420 కూపన్లు వ్రాసి పంపుకోవచ్చును. అచ్చుకూపన్లను పంపెడము. పురుషులు రు 60 లు పంపవలెను.

ఈక్రింది విధానమును గమనించి వెంటనే శాశ్వత మెంబరుషిప్పు సర్టిఫికేట్లను పొందుడు. మీరు మంచి లాభములను పొందెదరు.

ఇందు పాల్గొను అభ్యర్థులకు సలహా.

ఈ "సునాయాస పజిల్సు" సంస్థయందు శాశ్వత మెంబర్లుగా వుండి, యీసంస్థకు వచ్చే లాభములను, ప్రైజులను పొందుటకుగాను మెంబరుషిప్పు 1-కి రు 5 చొప్పున ఒకే మనిషి 10 మెంబరుషిప్పులవరకు పొందవచ్చును. అట్టి మెంబర్లు యీసంస్థకు భాగస్వాములై ప్రతి 6 నెలలకు మెంబరుషిప్పు 1-కి వచ్చులాభములను పొందవచ్చును. నష్టమునకు మెంబర్లు బాధ్యులుకారు. అదియును గాక అట్టిమెంబర్లు ప్రతిపజిలు పోటీనందు పాల్గొని రు 1 రుసుమునకు 7 కూపన్లకు తక్కువగాకుండ, పూరించి పంపుకొంటూ, అందు వచ్చు ప్రైజు ఫలితములనుకూడా పొందుచుండవచ్చును. 10 మెంబరుషిప్పులను పొందినవారు స్త్రీ, పురుషులు ఎవరైనను ఒక డైరెక్టరుగా నుండవచ్చును.

మెంబర్లుగా నుండువారు ఆచరింపవలసిన విధము:—(1) ప్రతి పోటీనందు తాను, తన బంధువులను, స్నేహితులను, ఇరుగులను ఇందు అభ్యర్థులుగా పాల్గొని కూపన్లను పూరించి పంపునట్లు ప్రోత్సహించుచుండవలయును. (2) ప్రతి నెలలో 10, 25 తేదీలయందు రెండుపజిల్సు పోటీలు ముగియుచుండును. అట్టి పోటీలయందు మెంబర్లు తప్పక పాల్గొని రు 1 కి 7 కూపన్లకు తక్కువగాకుండ కూపన్లకు పూరించి పంపుచుండవలయును. (3) ఒక పజిలుపోటీనందు వచ్చు ప్రైజు మొత్తము, లేక అందు ఏభాగమునైనను ఆ రెండవ పజిలు పోటీనందు మినహాయించగూడదు. (4) ప్రతి మెంబరుకు ఆయాపోటీలయందు వచ్చు మొత్తపురుసుమును, లాభనష్టములను, కర్చులువగైరాలను తెలియపర్చబడుచుండును. వాటిని తెలుసుకొని, తెలుసుకొనినట్లు ఎప్పటికప్పుడు జవాబు లిచ్చుచుండవలయును. (5) ఈసంస్థయొక్క ప్రొప్రైటరు, లేక మేనేజర్లకు మీకుతోచిన మంచిసలహాలను పజిల్సు విషయములో తెలుపుచుండవచ్చును. (6) ప్రతి మెంబరు యీసంస్థయొక్క లెక్కలను ఆఫీసునందు ఎప్పుడైనను తనికీ చేయవచ్చును.

ఈ మెంబరుషిప్పుల రుసుమును రాజమండ్రి ఆంధ్రబ్యాంకియందుంచి, ఈసంస్థయొక్క అన్నివ్యవహారములకు ప్రొప్రైటరు, డైరెక్టర్లయొక్క సలహాపైన వినియోగించుచుండును. గనుక వెంటనే మీకు కావలసిన మొత్తపు మెంబరుషిప్పులను, మెంబరుషిప్పు 1-కి రు 5 చొప్పున పంపుకొని మెంబరుషిప్పు సర్టిఫికేట్లను తెప్పించుకొని, శాశ్వతమెంబర్లుగాను, అభ్యర్థులుగాను, డైరెక్టర్లుగాను అయి, ఇందువచ్చులాభములను, ప్రైజులను గ్యారంటీగా పొందవచ్చును. కొలది మెంబరుషిప్పులే యివ్వదలచితిమి. గనుక త్వరపడిన వారలే మెంబర్లగుదురు.

ఈ సంస్థయొక్క వ్యాపారమును స్థిరముగా నడుపుటకుగాను ప్రతి పజిలు వెలువడుటకుముందుగా దానిమొత్తపు ప్రైజు సొమ్మును బ్యాంకియందుంచి, కలెక్షనువచ్చినను, రాకున్నను గెలిచే అభ్యర్థులకు వెంటనే ప్రైజులనిచ్చుటకుగాను కావలసియుండు మూలధనమును యీ మెంబరుషిప్పు సర్టిఫికేట్ల రుసుములనపొంది, అందుకు వినియోగించుటకుగాను, యీ సంస్థను స్థిర మొనర్చుచు లిమిటెడ్ చేయుటకుగాను యీ మార్గము ఉద్దేశించబడినది.

కాబట్టి ఆంధ్రులెల్లరు యీ విధానమును దయతో అంగీకరించి, ఆదరించుటకుగాను వెంటనే మీ మెంబరుషిప్పు రుసుమును పై నుదహరించినట్లుగ పంపి, మెంబరుషిప్పు సర్టిఫికెట్లను పొంది ధన్యులగుదురని ఆశించుచున్నాము.

ప్రొప్రయిటరు, సునాయాస పజిల్సు, (ఎ. పి.) మెయిన్‌రోడ్డు, రాజమండ్రి.

ఉద్యోగుల మార్పులు

మదరాసు, అక్టోబర్ 15:—

లెఫ్. కర్నల్ మాకురాబర్టుగారు మదరాసు వైద్య కళాశాల ప్రిన్సిపాలుగా రా॥ బ॥ ఎ. లక్ష్మణస్వామిమదల్యారుగారి పెలవులో నియమింపబడిరి.

మహాసూర్యావర్తి
పైత్యరోగాలకు మంచిది
తు॥ 1-కి రు. 5.
ఆర్వరసాయనశాల, ముక్త్యాల.

కుష్టు, బొల్లి వగైరా
మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటి చికిత్స. క్యాటలాగు ఉచితము.
జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో, (రిజిష్టర్డు) గోపాలపురం, తూర్పుగో॥ జిల్లా.

Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press 6 & 7, Thambu Chetty Street, Madras.